


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


ఉగాది శుభాకాంక్షలు..
మీ మహేష్ యాదవ్
పల్లె వెలుగు




సంపుటి :14 సంచిక :79 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 19-03-2026 పేజీలు :12 వెల :03/-


# మొజ్తాబా ఖమేనీని అంతం చేస్తాం -ఇజ్రాయెల్ వార్నింగ్



ఇరాన్ నూతన సుప్రీం లీడర్ ఆయతుల్లా మొజ్తాబా ఖమేనీ ని ఎక్కడ ఉన్నా వెతికి పట్టుకుని అంతం చేస్తామని ఇజ్రాయెల్ గట్టి హెచ్చరిక చేసింది. తమ దేశానికి ముప్పుగా ఉన్నవాళ్లు ఎప్పుడూ తమ టార్గెట్‌లోనే ఉంటారని పేర్కొన్నది. ఇరాన్

నూతన సుప్రీం లీడర్ అయతుల్లా మొజ్తాబా ఖమేనీ ని ఎక్కడ ఉన్నా వెతికి పట్టుకుని అంతం చేస్తామని ఇజ్రాయెల్ గట్టి హెచ్చరిక చేసింది. తమ దేశానికి ముప్పుగా ఉన్నవాళ్లు ఎప్పుడూ తమ టార్గెట్‌లోనే ఉంటారని పేర్కొన్నది. అయితే ప్రస్తుతం ఖమేనీ ఎక్కడున్నారనే దానిపై తమవద్ద సమాచారం లేదని మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పింది. మొజ్తాబా ఎక్కడున్నారన్న దానిపై మావద్ద ప్రస్తుతం సమాచారం లేదని, కానీ మా దేశానికి ముప్పుగా పరిణమించిన వారిని వెంబడించడం మాత్రం ఆపమని ఇరాన్ రక్షణ దళాల ప్రతినిధి ఎఫీ డెఫ్రిన్ అన్నారు. తమకు వ్యతిరేకంగా వ్యవహరించేవారు తమ నుంచి తప్పించుకోలేరని, వారిని తరిమి తరిమి అంతం చేస్తామని వ్యాఖ్యానించారు. ఎప్పుడు, ఎక్కడ అనేది ఇప్పుడే కచ్చితంగా చెప్పలేకపోయినా తమ టార్గెట్ మాత్రం మిస్ కాదని డెఫ్రిన్ వ్యాఖ్యానించారు.అమెరికా, ఇజ్రాయెల్ బలగాల దాడుల్లో గాయపడిన ఖమేనీని చికిత్స కోసం రష్యాకు తరలించినట్లు వచ్చిన వార్తలను ఇరాన్ ఖండించింది. ఇదొక కొత్తతరహా మానసిక యుద్ధమని, ఇరాన్ నేతలకు పారిపోవాల్సిన, దాక్కోవాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఇరాన్ బసీజ్ మిలీషియా అధిపతి జనరల్ గులాం రెజా సాల్మనీ ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందారని ఇరాన్ ధ్రువీకరించింది.



కర్నూలు నియోజకవర్గ ప్రజలకు. రైతులకు బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు పల్లె వెలుగు పత్రిక యజమాన్యానికి పాఠకులకు అరుణ్ కుమార్ గాడి బహుజన్ సమాజ్ పార్టీ తరఫున ఉగాది శుభాకాంక్షలు. మీ మహేష్ యాదవ్......

# కాంట్రాక్టర్లకు రూ.2 వేల కోట్ల బిల్లుల చెల్లింపులు



అమరావతి, మార్చి 18 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ అభివృద్ధి పనులు చేపట్టిన సుమారు 50,000 మంది చిన్న కాంట్రాక్టర్లకు ఊరటనిస్తూ దాదాపు రూ. 2 వేల కోట్ల విలువైన బిల్లుల చెల్లింపులకు ఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రణాళికాబద్ధంగా పెండింగ్ బిల్లుల చెల్లింపులు జరపాలని సీఎం చంద్రబాబు సూచించారు. బిల్లుల చెల్లింపులపై గత రెండు రోజుల నుంచి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కసరత్తు చేస్తున్నారు.

# మమతా బెనర్జీని మందలించిన సుప్రీంకోర్టు

**ఈడీ ఐప్యాక్ దాడుల్లో జోక్యం..**



కోల్‌కతాలోని ఐ-ప్యాక్ కార్యాలయంపై ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు జరిపిన సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జోక్యం చేసుకోవడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఇది హర్షించదగిన పరిణామం కాదని పేర్కొంది. ఇలాంటి అసాధారణ పరిస్థితుల్లో కేంద్ర ఏజెన్సీని ఎలాంటి పరిష్కారం లేకుండా వదిలేయవచ్చా అని అత్యున్నత న్యాయస్థానం ప్రశ్నించింది. మమతాబెనర్జీ జోక్యంపై ఈడీ వేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు ప్రశాంత్ కుమార్ మిశ్రా, ఎన్‌వీ అంజారియాతో కూడిన ధర్మాసనం బుధవారంనాడు విచారణ జరిపింది.రేపటి రోజు ఇలాంటి రైడ్స్ జరిగినప్పుడు మరో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటే పరిస్థితి ఏమిటి? ఈడీని ఎలాంటి పరిష్కారం లేకుండా వదిలేయవచ్చా?' అని ధర్మాసనం సూటిగా ప్రశ్నించింది. ఎలక్షన్ కన్సల్టెన్సీ ఐ-ప్యాక్ అధిపతి ప్రతీక్ జైన్ నివాసంపై దాడుల సందర్భంగా ముఖ్యమంత్రి చర్యలను ఈడీ తన పిటిషన్‌లో తప్పుపట్టింది.

# కేసీఆర్‌పై సీఎం ధ్వజం

**జీతాలు తీసుకుంటూ సభకు రారా..**



హైదరాబాద్, మార్చి 18 తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఉభయ సభలను ఉద్దేశించి చేసిన ప్రసంగం రాష్ట్ర అభివృద్ధికి ఒక మార్గదర్శిగా నిలిచిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. ఈరోజు(బుధవారం) అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చారు. భవిష్యత్తు ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు.

# గ్యాస్ కోసం బారులు తీరిన జనం



పట్టణంలో భారత గ్యాస్ ఏజేన్సీ వారు వారం రోజులుగా గ్యాస్ సిలిండర్లు ఇంటింటికి పం పిణీ చేయలేదు. అయితే బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో పంపిణీ చేస్తున్నారు. దీంతో వినియోగదారులు అక్కడికి పె ద్దఎత్తున తరలివచ్చారు.

# మోడీది రాక్షస పరిపాలన -షర్మిల

పద్మనాభం : ప్రధానమంత్రి మోడీ రాక్షస పాలన సాగిస్తున్నారని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల ఆరోపించారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కోరాడ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఉంటేనే రాజ్యాంగం ఉంటుందన్నారు.


# సంక్షేమం కోసమే అప్పులు

**వికలాంగులకు అండగా ఉంటాం : సిఎం చంద్రబాబు**


**మంగళగిరిలో 'దివ్యాంగుల శక్తి' ప్రారంభం**



**గుంటూరు జిల్లా ప్రతినిధి :** వికలాంగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం అప్పులు చేసినా, కేంద్రం నుంచి నిధులు తెచ్చినా పేదల సంక్షేమం కోసమేనని తెలిపారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో బుధవారం ఆర్‌టిసి బస్సుల్లో వికలాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌తో కలిసి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.

# ఈ ల్యాండ్ మాఫియా ముఠాను అడ్డుకునే వారే లేరా? అరికట్టే వాళ్లే లేరా?



ROR1b Report

| జిల్లా: Y.S.R. Kadapa - వై.ఎస్.ఆర్. కడప | మండలం: PORUMAMILLA - పోరుమామిళ్ల | | గ్రామం: AKKALREDDIPALLE - అక్కలరెడ్డి పల్లె | | Khata No:: 2779 | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | పట్టాదారుని పేరు | తండ్రి/ భర్త పేరు | ఖాతా నెంబరు | సర్వే నెం./ సబ్ డివిజన్ నంబరు | భూమి వివరణ | విస్తీర్ణం | పట్టదారుకు ఏ విధంగా సంక్రమించింది/ సాగు చేశారు | మ్యుటేషన్ ఆమోదించిన తేదీ |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | కల్లూరు ప్రభాకర్ రెడ్డి | [illegible] | 2779 | 1635 | పుంజ | 0.2600 | | |

ఈ రివిన్యూ రికార్డు మీ భూమి వెబ్ సైట్ నుండి ,10/05/2025 17:15:21 తేదీనా ద్వారా ప్రింట్ చేయబడినది.
The information contained made available through this web site is for information only and cannot be utilised as certified / authenticated copy for producing in any court or for enforcing any legal claims etc under the existing relevant Acts / Rules framed by the Government of Andhra Pradesh in this context



**పోరుమామిళ్ల, మార్చి 18 (పల్లె వెలుగు)**

కడప జిల్లా పోరుమామిళ్ల మండలం అక్కల్ రెడ్డి పల్లె గ్రామ పంచాయతీలో వెంకటాపురం గ్రామం నందు గత 80 సంవత్సరాలుగా నివాసం ఉండే కల్లూరు రామకృష్ణారెడ్డి కుమారుడు కల్లూరు శ్రీనివాసరెడ్డి ఆయన కుమారుడు కృష్ణారెడ్డి మాటలలో మాకు సర్వే నంబర్ 1635 నందు మా తాత ముత్తాత ల నుండి మా తండ్రి కి సంక్రమించిన(ఇచ్చిన) 78 సెంట్లు పైకి 26 సెంట్లు భూమి మా అనుభవంలో మా సాగులో ఉన్నది . దీని పై ఒక ల్యాండ్ మాఫియా కన్ను పడింది. 2022-2023 లో ఆ ముఠా దొంగ డాక్యుమెంట్స్ పుట్టించి మా మీదకు దౌర్జన్యానికి దిగినది. ఆరోజు మా పెద్దమ్మ ఆదిలక్ష్మి మెడలో ఉన్న సరుదు నల్లపూసల తాడు మంగళసూత్రం లాక్కొని వెళ్ళిపోయినారు. వెళ్లిపోయి మేము తీసుకోలేదు అని అబద్ధమాడినారు. తర్వాత గౌరవనీయులైన పోరుమామిళ్ల ఎస్ఐ పిలిచి వాళ్ళని మందలించినారు. అయినా వాళ్ల తీరుమారలేదు. ఇప్పుడు మళ్లీ అదే ముఠా అదే పని చేసినది దొంగ డాక్యుమెంట్స్ పుట్టించి ఆన్లైన్ నందు వారి పేరు ఎక్కించుట జరిగినది. రెవెన్యూ వారు దయవుంచి వారి పేరు తొలగించి చట్టబద్ధముగా అన్ని డాక్యుమెంట్స్ ఉన్న నాకు ఆన్లైన్ చేయగలరు ఆ ముఠా ఎవరు అనేది వాళ్ళ పేర్లు కల్లూరు ప్రభాకర్ రెడ్డి కల్లూరి రమాదేవి కల్లూరి సిద్ధారెడ్డి(టీచర్) కల్లూరి పెద్ద సిద్ధారెడ్డి వీరి బావ వీరు బావమరుదులు గాజులపల్లి వెంకటరెడ్డి గాజులపల్లె రామచంద్రారెడ్డి గాజులపల్లి సంజీవరెడ్డి వీళ్ళందరూ ఒక ముఠాగా ఏర్పడి ఈ ల్యాండ్ మాఫియాగా ఏర్పడి దౌర్జన్యానికి దిగుతున్నారు.కావున వీళ్ళకు అండగా ఉండేవారు మన ఎమ్మెల్సీ గోవిందరెడ్డి గారి దగ్గర పనిచేసే బాలిరెడ్డి వీరికి అండగా ఉన్నారు కావున నేను కోరుచున్నది గోవిందరెడ్డి సారు గారిని మేం పేదవారము మాకు తరతరాలుగా మేము ఇక్కడే ఉంటున్నాము. మా నివాస గృహలు కూడా ఇక్కడే ఉన్నాయి. మీరు మా ఊరిలో విచారించి చూడండి ఈ ముఠా మళ్లీ ఇదే పని చేయడం మళ్ళీ మా మీద దౌర్జన్యం చేయడానికి రెడీ కావడం ఎంతవరకు న్యాయమో ఆలోచించండి దయచేసి ఆ బాలి రెడ్డి నుండి నాకు న్యాయం చేయండి. ఆ వ్యక్తిని మందలించి ఇలాంటి పనులు మళ్లీ మళ్లీ చేయవద్దని చెప్పండి సార్. 2023 లో జరిగిన గొడవకు సంబంధించిన వీడియో కూడా పెడుతున్నాం సార్ మా మీద దయ ఉంచి ఈ ముఠా తిరిగి దౌర్జన్యానికి దిగకుండా ఉండాలని ముందస్తుగా వాళ్లకు విన్నపము చెయ్యాలి అని ఆశిస్తున్నాను.

## రామాపురంలో బీజేపీ కిసాన్ మోర్చా ఏర్పాటు



**బండిఆత్మకూరు పల్లెవెలుగు మార్చి 18:**

బండిఆత్మకూరు మండల పరిధిలో ఉన్న రామాపురం గ్రామంలో బి జె పి కిసాన్ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 15మందితో కూడిన బి జె పి గ్రామ కిసాన్ మోర్చా కమిటీ ని ఏర్పాటు చేశారు. జిల్లా లో భారతీయ పార్టీని బలోపేతం చేయడమే ధ్యేయంగా జిల్లా లోని ప్రతి గ్రామంలో బీజేపీ కిసాన్ మోర్చా గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షలు బిజ్జం సుబ్బారెడ్డి తెలిపారు. రాష్ట్ర బీజేపీ అఫ్యక్షులు పి వి యన్ మాధవ్,కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కిసాన్మోర్చా గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారని అందులో భాగంగా నంద్యాల జిల్లాలో కిసాన్ మోర్చా కమిటీలు వేస్తున్నామని బిజ్జం సుబ్బారెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి మోడీ విధానాలు గ్రామ ప్రగతికి ఎంతగానో పడుతున్నాయని, అలాగే ముఖ్యంగా రైతుల కోసం వ్యవసాయ రంగం కోసం కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్న తీర్పట్ల నమ్మకంతో బిజెపికి అన్ని గ్రామాల్లో రైతులు పెద్ద ఎత్తున చేరబోతున్నారని బిజ్జం తెలియజేశారు. వచ్చే నెలలో ఏప్రిల్ 6వ తేదీ బిజెపి ఆవిర్భావ దినోత్సవం నాటికి జిల్లాలోని చాలా గ్రామాల్లో గ్రామ కిసాన్మోత్సవం కమిటీ ఏర్పాటు చేస్తామని విజయం తెలిపారు. కిసాన్ మోర్చా గ్రామ కమిటీల సహకారంతో మన ఊరు మన జెండా కార్యక్రమం 10 గ్రామంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అభివృద్ధి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని విజయం సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డోలు శంకరయ్య, బేరి హరిబాబు, డోలు రామకృష్ణుడు,నీలకంఠం శ్రీకాంత్,గాజుల వెంకటేష్, సాయన్నగారి రామకృష్ణ, గుంటూరు మహేష్,ఎర్రమోహన్, గుండూరి వెంకటరమణ, దబడపల్లి వెంకటరమణ, బంగి వెంకటేష్,చాకలి ఎల్లయ్య,వడ్డే ఎల్లయ్య, రామశెట్టి భాస్కర్, తో పాటు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కడమూరు విలువిద్య 'బాల'కిశోరం.. జాతీయ స్థాయికి ఇషాంత్ పయనం

**రాష్ట్ర స్థాయి ఆర్చరీలో మెరిసిన నాలుగో తరగతి విద్యార్థి**

**ఒలింపిక్ విభాగం 'రికర్వ్'లో అద్భుత ప్రతిభ**

**హర్షం వ్యక్తం చేసిన రాజకీయ, క్రీడా ప్రముఖులు**





**పల్లె వెలుగు, కర్నూలు బ్యూరో:**

లక్ష్యంపై గురి పెడితే వయసుతో నిమిత్తం లేదని నిరూపించాడు కర్నూలు జిల్లా కడమూరు గ్రామానికి చెందిన చిన్నారి సంధ్యపోగు ఇషాంత్. కృష్ణా జిల్లా నూజివీడు వేదికగా ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో ఇషాంత్ మెరుపులు మెరిపించాడు. అండర్-10 బాలుర విభాగంలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, రాష్ట్ర స్థాయిలో 8వ స్థానాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా, ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికై జిల్లా ఖ్యాతిని చాటాడు. ఒలింపిక్ విభాగంలో అరుదైన ప్రతిభ ఆర్చరీ క్రీడలో 'రికర్వ్' విభాగం అత్యంత క్లిష్టమైనది. అంతర్జాతీయ స్థాయిలో, ముఖ్యంగా ఒలింపిక్స్‌లో కేవలం ఈ రికర్వ్ విభాగానికే గుర్తింపు ఉండటంతో క్రీడాకారులు దీనిని సవాలుగా తీసుకుంటారు. కేవలం నాలుగో తరగతి చదువుతున్న ఇషాంత్, ఇంత చిన్న వయసులోనే ఈ విభాగంలో జాతీయ స్థాయికి ఎంపిక కావడంపై క్రీడా నిపుణులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రముఖుల ప్రశంసలు - శుభాకాంక్షల వెల్లువ ఇషాంత్ సాధించిన ఈ ఘనత పట్ల పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలంకి రామస్వామి, పాణ్యం కోఆర్డినేటర్ మద్దిలేటి రెడ్డి, కర్నూలు జిల్లా ఈసీ మెంబర్ రవితేజ, డివిసి మెంబర్ మాలతి, జిల్లా సెక్రెటరీ రామ్మోహన్ రెడ్డి, కల్లూరు మండలం సెక్రెటరీ శివలింగం తదితరులు ఇషాంత్ ప్రతిభను కొనియాడారు. గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయికి ఎంపిక కావడం జిల్లాకే గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఒలింపిక్సే లక్ష్యం.. ఇషాంత్ విజయం పట్ల అతని తల్లిదండ్రులు మరియు బాబాయ్, హైకోర్టు అడ్వకేట్ చిట్టెన్న, రవికుమార్ ఆనందం వ్యక్తం చేశారు. "ఇషాంత్ ప్రతిభ మాకెంతో గర్వకారణం. జాతీయ స్థాయిలో కూడా రాణించి, భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కీర్తిని విశ్వవ్యాప్తం చేస్తాడని నమ్ముతున్నాం" అని వారు ఆకాంక్షించారు. కర్నూలు జిల్లా క్రీడాకారులు మరియు కడమూరు గ్రామస్తులు ఇషాంత్ కు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రికి గ్రామాల్లో రైతన్న మీకోసం వారోత్సవాలు







**గడప గడపకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం**

**ఆదోని రూరల్ పల్లె వెలుగు**

మండల పరిధిలోని మంత్రి గ్రామంలో బుధవారం టిడిపి యువ నాయకులు సిద్ధార్థ నాయుడు ఆధ్వర్యంలో రైతన్న మీకోసం వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ నాయుడు మాట్లాడుతూ రైతులను ఇంటింటికి కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాల ప్రయోజనం చేరేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే రైతులకు కరపత్రాలను అందజేసి, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఈ సంవత్సరానికి వ్యవసాయ ఖర్చుల కోసం ప్రభుత్వం అందిస్తున్న రూ. 20,000 ఆర్థిక సహాయం గురించి గ్రామస్థులకు, రైతులకు వివరించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సిద్ధార్థ నాయుడు గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, మండల అధ్యక్షులు శివప్ప, రంగన్న, లక్ష్మీనారాయణ, జిందా శంకర్, ఎక్స్ కౌన్సిల్ అంజి, సదుల్లా, గిడ్డయ్య, శంకర్, మాంత్రికి రాము, పెద్ద గిడ్డయ్య, గిడ్డయ్య, రామంజి, క్లస్టర్లు, యూనిట్లు బూత్ కన్వీనర్లు, రాష్ట్ర, పార్లమెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ల సేవలు అభినందనీయం.. వైకాపా ఐక్యతే మన బలం





**పదవీకాలం ముగిసిన సందర్భంగా కార్పొరేటర్లను సన్మానించిన కాటసాని దంపతులు**

**కూటమి కుట్రలను తిప్పికొట్టిన కార్పొరేటర్లకు ప్రత్యేక అభినందనలు జగనన్న ఆశయాలతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: కాటసాని రామభూపాల్ రెడ్డి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు నగర పాలక సంస్థ కార్పొరేటర్ల పదవీకాలం ముగిసిన సందర్భంగా, ప్రజలకు విశేష సేవలు అందించిన కార్పొరేటర్లను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమామహేశ్వరమ్మ ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, కార్పొరేటర్లందరినీ శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

కూటమి ఒత్తిళ్లను ఎదిరించి.. నిలబడ్డారు! ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని దక్కించుకోవడానికి అనేక కుతంత్రాలు పన్నిందని విమర్శించారు. అయితే, ఆ ఒత్తిళ్లకు లొంగకుండా, పార్టీకి అండగా ఉంటూ కార్పొరేటర్లందరూ ఐక్యతతో కూటమి కుట్రలను తిప్పికొట్టారని వారి పట్టుదలను కొనియాడారు. పార్టీపై విధేయతతో ఉంటూ ప్రజలకు సుపరిపాలన అందించడంలో కార్పొరేటర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం పదవులతో పనిలేకుండా, ఎప్పటిలాగే పార్టీ బలోపేతానికి మరియు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ నిరంతరం శ్రమించాలని కాటసాని సూచించారు. "పదవిలో ఉన్నా లేకున్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సైనికుల్లా పని చేయాలి. జగనన్న ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ఇప్పటి నుంచే పునాదులు వేయాలి" అని పిలుపునిచ్చారు. సన్మానం పొందిన కార్పొరేటర్లు కాటసాని దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతూ, తాము ఎల్లప్పుడూ పార్టీ వెంటే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ పరాభవ“ నామ సంవత్సర గ్రీటింగ్స్ ఆవిష్కరించి ప్రముఖులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జమాఅతె ఇస్లామీ హింద్, నంద్యాల శాఖ











**పుడమి పై శాంతి, సామరస్యం పరిమళించాలని ప్రార్ధిస్తూ “శ్రీ పరాభవ నామ సంవత్సరాన్ని శుభ సంకల్పంతో.. ఆహ్వానిద్దాం -- సమద్.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రతి తెలుగు నూతన సంవత్సరం ఉగాదిని ఆహ్వానిస్తు రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖులను కలిసి జమాఅతె ఇస్లామీ హింద్ శుభాకాంక్షలు తెలుపటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో నంద్యాల జేఐహెచ్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో “శ్రీ పరాభవ“ నామ సంవత్సర ఉగాది గ్రీటింగ్ కార్డ్స్ ను నంద్యాల అధ్యక్షులు అబ్దుల్ సమద్ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా సమద్ దేశవిదేశాలలో, తెలుగు రాష్ట్రాలలో మరి ముఖ్యంగా నంద్యాల వాసులకు “ శ్రీ పరాభవ“ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కాలం అమూల్యమైన ధనం, జీవితం అంతకన్నా విలువైన వనం అని నందన వనం లాంటి ఈ దేశాన్ని ప్రేమిస్తూ, కాపాడుకుంటూ “ శ్రీ పరాభవ“ నామ సంవత్సరాన్ని శుభ సంకల్పంతో ఆహ్వానిస్తున్నామన్నారు. అనంతరం నంద్యాల తహశీల్దార్ శ్రీనీవాసులు గారిని, మాజి ఎంఎల్ శ్రీ శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, శ్రీ తాతిరెడ్డి తులసీ రెడ్డి, ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్,ప్రముఖ వైశ్య నాయకులు కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుబ్బ గురుమూర్తి, శ్రీ చింతల మోహన్ రావు, రాష్ట్ర కాంగ్రేస్ కార్యదర్శి; ప్రముఖ న్యాయవాది శ్రీ రావినూతల దుర్గా ప్రసాద్, తాలుకా పోలీస్ స్టేషన్ ఎస్సై ని తదితర పుర ప్రముఖులను, మీడియా సోదరులను, వ్యాపారస్తులను కలిసి గ్రీటింగ్ కార్డులు, గీటురాయి పత్రికా ఇస్తూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖులు స్పందిస్తూ ఇది మంచి సాంప్రదాయమని, హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే జమాతె ఇస్లామి సేవలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ షోయబ్ జమా, వరంగల్ సలీం, ముహమ్మద్ షఫీ, ముహమ్మద్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు. ఇంకా రెండు మూడు రోజులు ప్రజలకు వ్యక్తిగతంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతాయి అని సమద్ తెలిపారు.

# జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి మంత్రి ఎన్ఎండి ఫరూక్





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో మార్చి 25 తేదీ స్థానిక ఎన్టీఆర్ షాది ఖానా నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి తో కలిసి మంత్రి ఎన్ఎండి ఫరూక్ పోస్టర్లను రిలీజ్ చేశారు . ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 13 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని . దాదాపు 920 పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ గారు సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ప్రజలందరికీ ‘పరాభవ’ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలి**

**ఏపీ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ‘నాగేంద్రుడు’ ఆకాంక్ష**

**పల్లె వెలుగు యాజమాన్యం, రిపోర్టర్లకు ప్రత్యేక శుభాకాంక్షలు**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా ప్రజలందరికీ ఏపీ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు, ఓబీసీ మోర్చా జిల్లా మీడియా కన్వీనర్ మరియు యూజేఎఫ్ నగర అధ్యక్షుడు నాగేంద్రుడు ‘పరాభవ‘ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. అనుబంధాల పండుగ ఉగాది ఈ సందర్భంగా నాగేంద్రుడు మాట్లాడుతూ.. “ఉగాది పండుగ మన సంస్కృతికి ప్రతీక. చేదు అనుభవాలను మర్చిపోతూ, తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, ఆత్మీయత అనుబంధాలను పెంచుకోవాలని మనకు ఈ పండుగ నేర్పిస్తుంది. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి లాగే, జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ అందరూ కలిసిమెలిసి ఉండాలి“ అని పిలుపునిచ్చారు. పల్లె వెలుగు బృందానికి శుభాకాంక్షలు జిల్లా ప్రజలతో పాటు, నిరంతరం వార్తలను చేరవేసే పల్లె వెలుగు యాజమాన్యానికి, రిపోర్టర్లకు, తన తోటి మిత్రులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేకంగా ఉగాది శుభాకాంక్షలు అందజేశారు. ఈ కొత్త ఏడాది అందరికీ విజయాలను అందించాలని కోరుకున్నారు.



# అధికారులకు కలిసి వస్తున్న శిక్షణలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 18 :**

శిక్షణల పేరుతో సభ్యులకు నిర్వహిస్తున్న సమావేశాలు కొందరు అధికారులకు కల్పవృక్షంలా మారుతూ ఉన్నాయి. దీంతో కొందరు అధికారులు శిక్షణ ద్వారా వచ్చిన సొమ్మును గుట్టు చప్పుడు కాకుండా జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు గుప్పు మంటున్నాయి. మండల పరిషత్ కార్యాలయాల్లో నెలలో ఏదో ఒక విధంగా సభ్యులకు కిందిస్థాయి సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. సమావేశంలో పాల్గొనే సభ్యులకు భోజన సౌకర్యాలతో పాటు, స్వల్పంగా బత్తారూపంలో ప్రభుత్వం చెల్లిస్తూ ఉంటుంది. ఈ చెల్లింపు విధానంలో కొందరు సిబ్బంది చేతివాటాన్ని పరదర్శిస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి. బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మూడు నెలల కాలంలో పదికి పైగా సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. సమావేశాలకు హాజరైన వారికి పెళ్లి భోజనాలు గుర్తుకొచ్చేలా పసందైన వంటకాలతో శిక్షణకు వచ్చిన సభ్యులకు రుచి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే శిక్షణకు వచ్చిన సభ్యులు పదుల సంఖ్యలో లేనప్పటికీ వందల సంఖ్యలో హాజరైనట్లుగా నమోదు చేసి వారికి బత్తాల రూపంలో వచ్చే సొమ్మును కొందరు నొక్కేస్తున్నారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఉగాది పండుగ సమీపిస్తున్న వేళ శిక్షణ కార్యక్రమం ఇద్దరు సిబ్బందికి కలిసొచ్చింది. నిన్నటికి నిన్న బండి ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల అభివృద్ధి పై సుస్థిర అభివృద్ధి అనే అంశంపై ప్రత్యేకంగా వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ సర్పంచులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని అధికారులు బహిర్గతం చేయకపోవడం విమర్శలకు దారితీస్తూ ఉంది. బండి ఆత్మకూరు మండలంలో 200 పైగా గ్రామ వార్డు సభ్యులు ఉండగా 15 మంది గ్రామపంచాయతీ సర్పంచులు ఉన్నారు. నిన్న జరిగిన సమావేశానికి కడమల కాలువ వెంగళరెడ్డిపేట బండి ఆత్మకూరు చెందిన ఆరు మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు. హాజరైన సభ్యులకు భోజన సౌకర్యంతో పాటు కలిపి ఒక్కొక్కరికి 290 రూపాయలు చెల్లించాల్సి ఉంది. సమావేశానికి ఆ సభ్యుడు హాజరై ఉంటేనే బత్తా చెల్లించాల్సి ఉంటుంది. సమావేశానికి వచ్చిన సభ్యుడు హాజరైనట్లు ఆన్లైన్లో నమోదు చేసుకొని అటెండెన్స్ వేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్ ఓటిపి ద్వారా అటెండెన్స్ వేసుకొని సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. శిక్షణ కార్యక్రమానికి సభ్యులు తక్కువగా హాజరు కావడంతో మిగిలిన సొమ్మును ఎలా రాబట్టుకోవాలని అధికారులు జిమ్మిక్కులు చేసే ప్రయత్నాలు చేశారు అందుబాటులో ఉన్న కార్యదర్శులను సిబ్బందిని కార్యాలయానికి రప్పించుకొని వాళ్ల ద్వారా ఓటీపీల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారనేది చర్చనీయాంశమౌతూ ఉంది. సమావేశానికి సభ్యులు పదుల సంఖ్యలో కూడా హాజరు కాలేదన్న విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకొని వెళ్తే, ఎంపీడీవో గాయత్రి వేరే విధంగా సమాధానం ఇచ్చారు. సభ్యులు సమావేశానికి రాకపోవడం ఏమిటి? టంచనుగా అందరూ భోజన సమయానికి హాజరయ్యారు కదా! అంటూ చెప్పుకొచ్చారు. ఇలా అధికారులు ఒకరికొకరు పొంతనలేని సమాధానాలు చెబుతూ ఉండటం వల్ల, కార్యాలయంలో జరుగుతున్న శిక్షణలు కింది స్థాయి సిబ్బందికి కలిసి వస్తున్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహమే లేదు. సమావేశాలకు భోజనాలు తెప్పించే విషయంలో, బత్తాల చెల్లి విషయంలో కార్యాలయంలో ఇద్దరు కింది స్థాయి సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారన్న విషయం కూడా ప్రస్తుతం గుప్పుమంటూ ఉంది. భోజనాలు తెప్పించే విషయంలో ఆ ఇద్దరే కక్కుర్తి పడుతున్నారు అన్న విషయాన్ని తెలుసుకున్న కొందరు కిందిస్థాయి సిబ్బంది ముక్కున వేలు వేసుకుంటూ వారు ప్రవర్తిస్తున్న తీరును అసహ్యించుకుంటున్నారు.

# దివ్యాంగులకు ఉగాది, రంజాన్ పండుగ సరుకుల కిట్ల పంపిణీ




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మహమ్మద్ రఫీ ల సౌజన్యంతో 30 మంది పేద దివ్యాంగులకు పండుగ కిట్లు అందజేశారు. దివ్యాంగులకు ఐఎంఏ వైద్యుల సహకారం కొనసాగిస్తాం: డాక్టర్ మధుసూదన్ రెడ్డి. ఉగాది, రంజాన్ పండుగలు పురస్కరించుకుని బుధవారం నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో, నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ మహమ్మద్ రఫీ ల సౌజన్యంతో 30 మంది పేద దివ్యాంగులకు పండుగ సరుకుల కిట్లను ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ మహమ్మద్ రఫీ లు మాట్లాడుతూ ఐఎంఏ నంద్యాల తరపున దివ్యాంగులకు నిరంతరం సహకారం అందజేస్తున్నామని, హిందూ ముస్లింలకు ప్రధాన పండుగలైన ఉగాది, రంజాన్ పురస్కరించుకుని పేద దివ్యాంగులకు పండుగ సరుకులు అందజేయడం జరిగిందని అన్నారు. దివ్యాంగులు పండుగ బాగా చేసుకునేందుకు తోడ్పడే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేశామన్నారు. దివ్యాంగులకు నంద్యాల వైద్యుల సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామన్నారు. ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి.రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం, లయన్స్ క్లబ్ సభ్యుడు రామయ్య, కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, దివ్యాంగులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యం

ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



పల్లె వెలుగు న్యూఢిల్లీ.

కేంద్ర ప్రభుత్వం ద్వారా భారతదేశ ప్రజలకు ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం పనిచేస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, పార్లమెంట్ హెల్త్ స్టాండింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం న్యూ ఢిల్లీలో నిర్వహించిన హెల్త్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా ఆరోగ్య రంగ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధానాలపై విస్తృతంగా చర్చించడం జరిగిందని, ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై సుధీర్ఘంగా చర్చించి, పార్లమెంట్ హెల్త్ స్టాండింగ్ కమిటీ సభ్యుల అభిప్రాయాలు పంచుకోవడం జరిగిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# పేద ముస్లిం కుటుంబాలకు 'రంజాన్ తోఫా'.. కలెక్టర్ డా. ఏ. సిరి పంపిణీ

అల్ మేవా సేవా దృక్పథం అభినందనీయం

200 కుటుంబాలకు నిత్యావసరాలు, నగదు అందజేత

కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఘనంగా కార్యక్రమం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నిరుపేద ముస్లిం కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే లక్ష్యంతో ఆల్ మైనారిటీ వెల్ఫేర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'రంజాన్ తోఫా' పంపిణీ కార్యక్రమం బుధవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి స్వయంగా లబ్ధిదారులకు తోఫా కిట్లను అందజేసి ప్రారంభించారు. పేదలను ఆదుకోవడం పుణ్యకార్యం: కలెక్టర్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల వల్ల పండుగ జరుపుకోలేని స్థితిలో ఉన్న సుమారు 200 మంది పేద ముస్లిం కుటుంబాలను గుర్తించి, వారికి అండగా నిలవడం గొప్ప విషయమన్నారు. ఒక్కో లబ్ధిదారునికి ₹600 విలువైన నిత్యావసర సరుకులు (బియ్యం, కిరాణా) మరియు పండుగ ఖర్చుల కోసం ₹400 నగదు కలిపి మొత్తం ₹1000 విలువైన తోఫాను అందజేయడం జరిగిందని వివరించారు. సాటి మనుషులకు సహాయం చేయడం అత్యంత పుణ్యకార్యమని, ఈ బృహత్తర కార్యక్రమానికి సహకరించిన దాతలను, అల్ మేవా ప్రతినిధులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సబిహా పర్వీన్, జిల్లా ముస్లిం మైనారిటీ ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ ముక్తియార్ బాషా, జనరల్ సెక్రెటరీ రియాజ్ బాషా, వైస్ ప్రెసిడెంట్ జాకిర్ హుస్సేన్, ఫైనాన్స్ సెక్రెటరీ షఫీ అహ్మద్, ఉమెన్ సెక్రెటరీ సహారా భాను, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జమిల్ ఉద్దీన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సఫియుల్లా బైగ్, అబ్దుల్ కాలిక్, ఇంతియాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. తోఫా అందుకున్న లబ్ధిదారులు కలెక్టర్ కు, అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాలలో 'రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం' కరపత్రాల విడుదల.

అన్నదాత సుఖీభవ పి.ఎం. కిసాన్ ద్వారా రైతులకు ఏడాదికి రూ. 20,000 ఆర్థిక సాయం. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఐదు అంచెల వ్యూహం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు . బుధవారం నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 'రైతన్న సేవలో... మన మంచి ప్రభుత్వం' మరియు 'రైతన్న! మీ కోసం' పేరుతో రూపొందించిన ప్రత్యేక కరపత్రాలను స్థానిక రైతులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని కేవలం జీవనాధారంగానే కాకుండా, గౌరవప్రదమైన లాభసాటి రంగంగా మార్చడానికి కట్టుబడి ఉందన్నారు. ప్రతి రైతు కుటుంబానికి 'అన్నదాత సుఖీభవ పి.ఎం. కిసాన్' పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 14,000, కేంద్రం రూ. 6,000 కలిపి ఏటా రూ. 20,000 నేరుగా ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు. మార్చి 13, 2026న మూడవ విడత నిధులు కూడా విడుదలయ్యాయని గుర్తుచేశారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ (ఏఐ మరియు డ్రోన్లు), ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు అనే ఐదు సూత్రాలతో రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాయలసీమను 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్'గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బిందు, తుంపర సేద్యానికి ఎస్సీ, ఎస్టీ రైతులకు 100%, ఇతరులకు 90% వరకు రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు . సాగులో ఏఐ , శాటిలైట్ సర్వేలు, డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని, దీనికోసం 'ఫార్మర్ యాప్' ( ఏ పి ఏ ఐ ఎం ఎస్ 2.0) అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. ఉల్లి, కోకో, ఆయిల్ పామ్ రైతులకు అదనపు ప్రోత్సాహకాలు అందించడంతో పాటు, నల్లబరి పొగాకు రైతులకు గతంలో ఎన్నడూ లేని విధంగా మద్దతు ధర కల్పించి ఆదుకున్నామని మంత్రి ఫరూక్ తెలిపారు . రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే వరకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల మండల టీడీపీ కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, యాలూరు వెంకటేశ్వర్ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , కొల్లి చంద్రశేఖర్ రెడ్డి, పుండరీశ్వర్ రెడ్డి , గోవింద నాయుడు, కృపాకర్ , సుధాకర్, ఓబులేసు పలువురు రైతులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



దివ్యాంగ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.








పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

దివ్యాంగులు సమాజంలో ఆత్మగౌరవంతో, సమాన అవకాశాలతో జీవించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంద్రధనుస్సు' కార్యక్రమంలో భాగంగా 'దివ్యాంగ శక్తి' (ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం) పథకాన్ని స్థానిక నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం మంత్రి ఫరూక్ దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు 100% ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా వారిపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా, వారు స్వేచ్ఛగా తిరిగేలా ప్రభుత్వం భరోసా ఇస్తోందని తెలిపారు . ఈ పథకం ద్వారా దివ్యాంగులు విద్య, ఉపాధి, మరియు ఆరోగ్య అవసరాల కోసం ఎక్కడికైనా సులభంగా వెళ్లవచ్చు అని . ఇది వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని అన్నారు . ఏ ఒక్క పౌరుడు వివక్షకు గురికాకూడదనే లక్ష్యంతో, అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి ఈ కార్యక్రమమే నిదర్శనం అన్నారు. అనంతరం మంత్రి ఫరూక్ లబ్ధిదారులతో నేరుగా ముఖాముఖి నిర్వహించి, పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. 10వ తరగతి పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ అంతరాయం లేని మార్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , రజియా సుల్తానా, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య స్థానిక క్లస్టర్ మరియు యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో దివ్యాంగ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల కలెక్టరేట్ ప్రాంగణంలో ఆత్మీయ కలయిక.

దివ్యాంగుల సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి ఫరూక్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.





దివ్యాంగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న ఆదరణకు, మమకారానికి నేడు నంద్యాల కలెక్టరేట్ సాక్ష్యంగా నిలిచింది. 'దివ్యాంగ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించిన అనంతరం, రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో దివ్యాంగులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. మంత్రి ఫరూక్ స్వయంగా దివ్యాంగుల మధ్య కూర్చుని, వారితో కలిసి భోజనం చేస్తూ ఆత్మీయంగా మాట్లాడారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు వారికి అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. భోజన సమయంలో దివ్యాంగులు తమ ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకురాగా, వాటిని సానుకూలంగా విన్న ఆయన, తక్షణమే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని భరోసా ఇచ్చారు. భోజనం అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఈ రోజు మీ అందరితో కలిసి కూర్చుని భోజనం చేయడం నాకు ఎంతో తృప్తినిచ్చిందని . మిమ్మల్ని దివ్యాంగులుగా చూడటం లేదు, నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని అన్నారు . మీ చిరునవ్వులే మా ప్రభుత్వానికి అసలైన బలం." అని తెలిపారు. భోజన సమయంలో మీరు నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను నేను స్వయంగా నోట్ చేసుకున్నానని . వీటన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించానని తెలిపారు . అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఇప్పటివరకు ప్రయాణం కోసం మీరు ఇబ్బందులు పడేవారు. కానీ ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా మీరు ఎక్కడికైనా ఉచితంగా వెళ్లవచ్చు అని . ఇది కేవలం పథకం కాదు, మీ ఆత్మగౌరవ ప్రయాణం." అని తెలిపారు శారీరక వైకల్యం మీ ప్రతిభకు అడ్డంకి కాకూడదని . విద్య, ఉపాధి రంగాల్లో మీరు రాణించేలా ప్రభుత్వం అన్ని రకాల మద్దతు ఇస్తుందని . మీలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే మా సంకల్పం అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో మాది సంక్షేమ పాలన అని, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే మా ధ్యేయం." అన్నారు మంత్రి ఫరూక్ ప్రోటోకాల్ పక్కన పెట్టి తమతో కలిసి సామాన్యుడిలా భోజనం చేయడం పట్ల దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆత్మీయ భోజన కార్యక్రమంలో నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, రజియా సుల్తానా, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఇతర రెవెన్యూ మరియు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు సిద్ధం కావాలి






**-ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం**

**నంద్యాల ప్రతినిధి. మార్చి 18 (పల్లె వెలుగు ):**

నంద్యాలలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ మరియు సొసైటీ సంయుక్తంగా "అలుమ్ని మెంటార్‌షిప్: క్రాఫ్టింగ్ యువర్ కెరీర్ పాత్" అనే అంశంపై ఒక రోజు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల పూర్వ విద్యార్థులు మిస్టర్ బి. మాధవ రావు (ఫిజికల్ డిజైన్ ఇంజనీర్, ఇంటెల్ కార్పొరేషన్, బెంగళూరు), మిస్టర్ ఎన్. సురేష్ (వెరిఫికేషన్ ఇంజనీర్, మేవిన్ సిస్టమ్స్, బెంగళూరు) మరియు మిస్టర్ ఎన్. ఆదిత్య రెడ్డి (జూనియర్ డిజైన్ వెరిఫికేషన్ ఇంజనీర్, మేవిన్ సిస్టమ్స్, బెంగళూరు) హాజరయ్యారు.విద్యార్థులు తమ చదువు పూర్తి చేసిన తర్వాత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎలా సిద్ధం కావాలి మరియు సెమీకండక్టర్ రంగంలో ఉన్న అవకాశాల గురించి నిపుణులు వివరించారు.మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా డిజైన్ ఇంజనీరింగ్‌లో నైపుణ్యాలను ఎలా మెరుగుపరుచుకోవాలో విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ప్రస్తుత విద్యార్థులకు మెంటార్‌లుగా ఉండి సహకరిస్తామని హామీ ఇచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఇటువంటి అలుమ్ని ప్రోగ్రామ్స్ ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈసిఈ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ వై. మల్లికార్జున రావు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బి. ఆలేఖ్య హిమబిందు పర్యవేక్షించగా, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కాషాయ జెండాలు తోరణాలు పంపిణీ





**నంద్యాల ప్రతినిధి. మార్చి 18 (పల్లె వెలుగు ):**

చింతలపల్లె వాసు ఆధ్వర్యంలో బేటి పేట అరుణతి నగర్ లో ఇంటింటికి కాషాయ జెండాలు తోరణాలు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో పెద్దలు గోళ్ళ సుదర్శన్ పాలూరు సుబ్బారావు ఆది నారాయణ బిజెపి నాయకుడు శంకర్ సాత్విక్ రెడ్డి. అరుంధతి నగర్ కు చెందిన నర్సింహ మరియు బయట కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ మాట్లాడుతూ గతంలో కూడా వాసు భవాని బట్టలు భవాని పూజ ముగ్గుల పోటీలు మరి ఎన్నో సేవా కార్యక్రమంలో చేస్తున్నాడు ఇలాంటి కార్యక్రమాలు పేదవారికి చేయడం వల్ల వాళ్లకు మనోధైరం కలుగుతుందని తెలిపారు.మరియు పాలూరు సుబ్బారావు మాట్లాడుతూ ఈ ఉగాది నాడు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఒకరికి ఒకరు సోదరి సోదరా భావాలతో కలిగి ఉండాలని ఎల్లప్పుడూ మన హిందూ ధర్మాన్ని కాపాడుతూ ఉండాలని తెలిపారు మరియు చింతలపల్లి వాసు మాట్లాడుతూ గత 8 సంవత్సరాల నుండి ఇలాంటి సేవా కార్యక్రమంలో దాతల సహకారంతో చేస్తున్నానని దాతలు లేకుంటే నేను ఎలాంటి కార్యక్రమాలు చేసే వారిని కాదు వాళ్లకు సపోర్ట్ ఉంది కాబట్టి ముందు ముందుకు మరిన్ని కార్యక్రమాలను చేస్తానని తెలిపారు.అలాగే మనకి ఎన్ని ఇబ్బందులు వచ్చినా కూడా మనం మతం మారడం సరైన మార్గం కాదు మన హిందూ ధర్మం చాలా గొప్పది హిందువుని గర్వించు హిందువుగా జీవించు.

# ఈద్ కిట్స్ పంపిణీ చేసిన చాంద్ బడా ఎస్ డి పి ఐ నాయకులు మరియు జోయా హెల్పింగ్ హాండ్స్ సభ్యులు







**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

ఎస్ డి పి ఐ చాంద్ బాడ జోయా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లు పంపిణీ చేసినట్లు జోయ హెల్పింగ్ హాండ్స్ సభ్యురాలు పూల జరీన తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మనతో పాటు నిరుపేదలు కూడా ఆనందంగా ఈద్ పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో ఈద్ కిట్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పేద మరియు అవసరమైన కుటుంబాలకు పండుగ జరుపుకోవడానికి అవసరమైన 9 రకాల సరుకులతో కూడిన ఈద్ కిట్‌లను అందజేశామని తెలియజేశారు. ఎస్ డి పి ఐ పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యవర్గ సభ్యులు కరిముల్లా మాట్లాడుతూ రంజాన్ నెల అనేది దానం, దయ, సేవలతో కూడుకున్న పవిత్రమైన సమయం అని, సమాజంలోని ప్రతి ఒక్కరూ సంతోషంగా పండుగను జరుపుకోవడం మన బాధ్యత అని తెలిపారు. "మన ఆనందం పంచుకుంటేనే పండుగకు నిజమైన అర్థం ఉంటుంది" అని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఈద్ కిట్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా 60 పైగా ఈద్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోయా హెల్పింగ్ హ్యాండ్స్




సభ్యులు ఇస్మాయిల్, ఇశ్రాత్, ఫారుక్, ఎస్ డి పి ఐ పార్టీ చాంద్ బడా బ్రాంచ్ అధ్యక్షుడు సుహేల్ పాల్గొన్నారు.

# ఉగాది పురస్కారాలు



**బండిఆత్మకూరు పల్లెవెలుగు మార్చి 18:**

పశుసంవర్ధక శాఖలో విశిష్ట సేవలు అందించినందులకు గాను ఆ శాఖలోని అధికారులకు ఉగాది పురస్కారాలు లభించాయి. రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా పశు సంవర్ధఖ శాఖలో ఈ అవార్డుల కార్యమాన్ని ప్రవేశపెట్టింది. వెలుగోడు పశుసంవర్ధక శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న ఆకుల వెంకటేశ్వర్లు,బోయేరేవుల లో ఆహా శంకర్ నాయక్,బండిఆత్మకూరు పశు వైద్యాధికారి నాగేళ్ల అనూష పురస్కారాలకు ఎంపిక అయ్యారు.జిల్లా కేంద్రంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు ఏ డి వెంకటేశ్వర్లు ను,డాక్టర్ అనూష ను ఆహా శంకర్ నాయక్ ను శాలువాలతో,మేమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగస్థులు వారిని అభినందించారు.

# పాణ్యం వ్యవసాయ కమిటీ.. వారి సౌజన్యంతో ఉచిత పశువైద్య శిబిరం




**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

పాణ్యశీ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారి సూచనల మేరకు " ఉచిత పశు వైద్య శిబిరం " కార్యక్రమంలో భాగంగా పాణ్యశీ నియోజకవర్గం పరిధిలోని గడివేముల మండలశీ,దుర్వేసి గ్రామాశీ లో, బుధవారం .ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో,ముఖ్య అతిథులుగా.పాణ్యం మార్కెట్ యార్డ్ చేర్మెన్ శ్రీమతి అంగజాల గీత యాదవ్ పాణ్యం నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు అంగజాల కృష్ణ మాట్లాడుతూ యాదవ్ . పాణ్యం వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ రెహమాన్ . డైరెక్టర్ కరుణ . పశు వైద్యశాఖ. డాక్టరు ఏడి కమలాకర్ డాక్టర్ మల్లేశ్వరి . డాక్టర్.పావని గడిగరేవుల. డాక్టర్. గౌసియా బేగం. గోరుకల్లు జీఓ.విజయ సారథి. వారి సిబ్బందితో కలిసి పశువులకు ఉచిత పరీక్ష నిర్వహించి బస్సులోపు ఈ సీజన్లో గాలికుంటు వ్యాధి వ్యాప్తి చెందకుండా చూసుకోవడం చాలా మంచిది, గాలికుంటు వాది చేతిలో మగజీవాలను ఇతర జీవాలతో లేదా మందలలో కలవకుండా దూరంగా పెట్టవలెను ఎప్పటికప్పుడు పశువులను గమనిస్తూ వాటికి రోగం వచ్చినట్లయితే డాక్టర్ గారి సంప్రదించి వారి సూచనలు తప్పక పాటించవలెను అని అని వార్తలు చేశారు గ్రామంలో చాలావరకు ఈరోజు పశువులకు పరీక్షలు చేసి మందులు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ పోతిరెడ్డి రామకృష్ణారెడ్డి ఎల్లంపల్లి బూసి రెడ్డి రైతులు పశువు పెంపకదారులు పాల్గొన్నారు...

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోండి: ఎంపీపీ

**మహానంది, పల్లె వెలుగు**




వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని అధికారులను ఆదేశించారు. బుధవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్దామని తెలిపారు. అధికారులు అవృవద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లోని నెలకొన్న విద్యుత్, డ్రైనేజీ, పలు సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.అనంతరం ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ వెంకటరాముడు, ఏపీవో మల్లికార్జున, ఏపీఎం తిరుపాల్రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ జనార్ధన్





**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి పాఠశాల పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ కానిస్టేబుల్ జనార్ధన్ మానవత్వం చాటుకున్నారు. బుధవారం దివ్యాంగురాలు ఆర్ వెంకట జ్యోతికి పరీక్ష ఉందని తల్లిదండ్రులు వదిలి వెళ్లారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పరీక్ష కేంద్రం వద్ద కూర్చుని ఉన్న బాలికను విచారించారు. ఈ రోజు పరీక్ష లేదని 21వ తేదీ ఉందని చెప్పి మానవతా సాయంతో స్పందించారు. ఉపాధ్యాయుడు రియాజ్ సాయంతో ద్విచక్ర వాహనంపై ఇంటిదగ్గర వదిలిపెట్టారు. దీంతో సమయానికి స్పందించి తమ కూతురిని ఇంటి దగ్గరకు చేర్చినందుకు పోలీసు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాల తనిఖీ



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి, జడ్పీ పాఠశాల పరీక్షా కేంద్రాలను మహానంది ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఎస్ఐ మాట్లాడుతూ..విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని ఆదేశించారు. కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎవరూ గుమిగూడరాదని స్పష్టం చేశారు. ఎస్ఐ వెంట కానిస్టేబుల్లు శేఖర్, ఉసేని,జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు మన చంద్రబాబు





**ఆదోని రూరల్ పల్లె వెలుగు**

పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణంలో బుధవారం దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యాలు కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు కొంక సిద్ధార్థ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన భారతదేశంలోని ఏకైక పార్టీ మన కూటమి ప్రభుత్వమని అన్నారు. మన కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఇలాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు దివ్యాంగులకు ఉచిత ప్రయాణం ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు. ఆదోని పట్టణంలో కొత్త బస్టాండ్ లో దివ్యాంగుల ఉచిత బస్సు కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు, ఆదోని టిడిపి ఇంచార్జ్ మీనాక్షి నాయుడు,టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆదేశాల మేరకు,దివ్యాంగుల ఉచిత బస్సు పథకం ప్రారంభోత్సవానికి యువ నాయకులు యువ నాయకులు సిద్ధార్థ నాయుడు పాల్గొన్నారు. బస్టాండ్ నుంచి ఏరియా హాస్పిటల్ వరకూ దివ్యాంగులతో కలిసి కూటమి నాయకులతో కలిసి ప్రయాణం చేశారు.

# కమ్యూనిస్టు పార్టీ ముసుగులో భూ దందా





**నా భూమిని ఆక్రమించేందుకు దౌర్జన్యండ ప్రాణహాని బెదిరింపులు ఎదుర్కొన్న సుబ్బరాజేశ్వరరావు**

**కాశినాయన మార్చి 18 (పల్లె వెలుగు)**

కడప జిల్లా కాశినాయన మండలం ఇటుకులపాడు గ్రామంలో భూమి వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. సర్వే నెంబర్ 458లో 18.40 సెంట్ల రిజిస్టర్ భూమిని గ్రామానికి చెందిన గంజికుంట సుబ్బరాజేశ్వరరావు చట్టబద్ధంగా కొనుగోలు చేసి, 2019 నుంచి తన ఆధీనంలో ఉంచారు. అయితే, కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలను సృష్టించి భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. మైదుకూరు ప్రాంతానికి చెందిన ఆకుల ఓబులేసు, సావిశెట్టిపల్లి గ్రామానికి చెందిన సిపిఎం నాయకుడు పోలయ్య, ఇటుకులపాడు గ్రామానికి చెందిన ఆదినారాయణ రెడ్డి, రమణారెడ్డి, బాలయ్య, చిన్న కొండయ్య, పిచ్చయ్య, మల్లయ్య, పీరయ్య తదితరులు కుశాగ్రంగా భూమిపై దాడులు చేయాలని ప్రయత్నిస్తున్నారు. సుబ్బరాజేశ్వరరావు ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్ మరియు రెవెన్యూ కార్యాలయాలు ఇప్పటికే స్పందించాయి. అంతేకాక, కోర్టు వారి డాక్యుమెంట్లను పరిశీలించి ఇంట్రీమ్ ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసింది. అయినప్పటికీ నిందితులు పట్టించుకోకుండా, భూమిలో సాగు చేస్తున్న సమయంలో ప్రాణహానీ బెదిరింపులు, మానసిక వేధింపులు కొనసాగుతున్నాయి. బాధితుడు గుర్తు చేసినట్టుగా, నకిలీ పత్రాలు సృష్టించి తన భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించడం, ప్రభుత్వం మరియు స్థానిక అధికారులపై తప్పుడు ఆరోపణలు చేయడం జరుగుతోంది. "ఈ భూమి నిజానికి ఎవరిదో అధికారులు పూర్తిగా తెలుసు. న్యాయస్థానం, పోలీస్ వ్యవస్థపై నమ్మకం ఉంది. అయినప్పటికీ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం" అని సుబ్బరాజేశ్వరరావు పేర్కొన్నారు. స్థానికులు, బాధితుడు డిమాండ్ ప్రకారం, అధికారులు వెంటనే స్పందించి, భూమి యాజమాన్యంపై స్పష్టత ఇవ్వకపోతే ఊర్లో ఉద్రిక్తతలు మరింత తీవ్రత చెందే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.

# ముజఫర్ నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు

**జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన దాత శంకరప్ప కుటుంబం శ్రీరామనవమి అన్నదానానికి ₹10,116 విరాళం అందజేత దాతల సహకారంతోనే ఆలయాభివృద్ధి: ఆలయ అధ్యక్షులు దాసరి మోహన్**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





కర్నూలు నగరం కల్లూరు అర్బన్ 32వ వార్డు ముజఫర్ నగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం అమావాస్యను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. బి.ఆర్.రెడ్డి కాలనీకి చెందిన ప్రముఖ దాత వీర గోత్రం శంకరప్ప జన్మదినం సందర్భంగా, ఆయన కుటుంబ సభ్యులు స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ వేడుకను ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి మోహన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. సేవా కార్యక్రమాలకు విరాళం పూజా కార్యక్రమాల అనంతరం దాత శంకరప్ప కుటుంబ సభ్యులు హైమావతి, రాజశేఖర్, సరిత, నాగేంద్ర, చాముండేశ్వరి, తేజేశ్వర్, రామసాయి, భువనేశ్వర్ లు కలిసి ఈ నెల 27న జరగనున్న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం కోసం ₹10,116 నగదును ఆలయ కమిటీకి విరాళంగా అందజేశారు. వారి భక్తి తత్పరతను మరియు సేవా గుణాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి మోహన్ ప్రత్యేకంగా అభినందించారు. దాతలకు ఘన సన్మానం ఆలయ అభివృద్ధిలో భాగస్వాములవుతున్న శంకరప్ప, హైమావతి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు శాలువా మరియు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. దాతల సహకారంతోనే ప్రతి నెలా అమావాస్య పూజలు, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వంటి వార్షికోత్సవాలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధి కోసం భక్తులు, దాతలు ఇలాగే సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వడ్డె ఆంజనేయులు, కోశాధికారి వి.విజయ్ కుమార్, వడ్డె చంద్ర, వడ్డె నరసింహులు, వడ్డె కృష్ణ, నాగిరెడ్డి మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శాలివాహన చక్రవర్తి - కవయిత్రి మొల్ల సాంస్కృతిక వైభవ సభను విజయవంతం చేయండి

**కర్నూలులో పోస్టర్ విడుదల చేసిన బీజేపీ ఓబీసీ మోర్చా మరియు కుమ్మరి శాలివాహన సంఘం ఈ నెల 22న విజయవాడలో భారీ సభ**

**జిల్లా నుండి కుమ్మరి సోదరులు భారీగా తరలిరావాలని పిలుపు**

**కర్నూలు, పల్లె వెలుగు బ్యూరో:**



ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన విజయవాడలో నిర్వహించ తలపెట్టిన "శాలివాహన చక్రవర్తి – కవయిత్రి మొల్ల సాంస్కృతిక వైభవం" కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను బుధవారం కర్నూలులో ఘనంగా విడుదల చేశారు. జిల్లా భారతీయ జనతా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగన్న మరియు కుమ్మరి కుల సంఘం నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. కుల వైభవాన్ని చాటేలా సభ: ఉల్చాల లక్ష్మణ్ నాయుడు ఈ సందర్భంగా జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఉల్చాల లక్ష్మణ్ నాయుడు గారు మాట్లాడుతూ.. మన సంస్కృతి, సాంప్రదాయాలను మరియు శాలివాహన చక్రవర్తి, కవయిత్రి మొల్ల వంటి మహనీయుల చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు విజయవాడలో ఈ భారీ సాంస్కృతిక వైభవ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కుమ్మరి శాలివాహన కులస్థుల ఆత్మగౌరవాన్ని, కళా నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ కార్యక్రమం ఉండబోతోందని ఆయన పేర్కొన్నారు. బిజెపి ఓబీసీ మోర్చా ఎల్లప్పుడూ వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి, వారి సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. తరలి రావాలని విన్నపం కర్నూలు జిల్లా నలుమూలల నుండి కుమ్మరి శాలివాహన సోదరులు, యువకులు మరియు కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవాడ సభను దిగ్విజయం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సామాజిక చైతన్యంతో పాటు మన వారసత్వ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా ప్రతినిధులు, కుమ్మరి సంఘం నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతో సమాజ అభివృద్ధి సాధ్యం




జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు విజయ రహత్కర్.

జిల్లాలో సమస్యలపై కట్టుదిట్టమైన చర్యలు.

గత ఏడాదితో పోలిస్తే కేసులు తగ్గినట్లు వెల్లడి.

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా.

పల్లె వెలుగు శ్రీశైలం.

మహిళా సాధికారతతో సమాజ అభివృద్ధి సాధ్యమని జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు విజయ రహత్కర్ అన్నారు. బుధవారం శ్రీశైలంలోని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయం లోని మీటింగ్ హాల్ నందు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన "సమాజ పురోగతిని మహిళల అభివృద్ధితోనే అంచనా వేయాలి" అనే సూక్తిని ప్రస్తావిస్తూ, మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా 550 జిల్లాల్లో 'మహిళా జనసునావి' కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు జిల్లాల్లో విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమాల ద్వారా గృహ హింస, బలవంతపు శ్రమ, వృద్ధ మహిళలపై దౌర్జన్యాల వంటి అంశాలపై నేరుగా ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన నంద్యాల జిల్లా పరిపాలన, ఆర్థిక మరియు సామాజిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. 2025 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు 20.27 కోట్లకు పైగా డిజిటల్ లావాదేవీలు నమోదై, వాటి విలువ రు.1.09 లక్షల కోట్లకు చేరినట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో డిఏపి ఎరువుల వినియోగంలో దేశంలో అగ్రస్థానంలో నిలవడం విశేషమని పేర్కొన్నారు. ఈ విజయాల్లో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు. శ్రీశైలం ప్రాధాన్యత శ్రీశైలం దేవస్థానం వద్ద ఉగాది సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం వారి ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. శక్తిపీఠం మరియు జ్యోతిర్లింగం ఒకేచోట ఉండటం "శివ–శక్తి ఏకరూపం"కు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలపై నేరాల్లో 4.4 శాతం తగ్గుదల నమోదవడం సానుకూల పరిణామమని తెలిపారు. 'శక్తి టీమ్', 'స్త్రీ శక్తి' పథకాలు ద్వారా మహిళలకు భద్రత, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా కోట్లాది ప్రయాణాలను సులభతరం చేసినట్లు పేర్కొన్నారు. 'ఆపరేషన్ ట్రాక్' ద్వారా వేలాది అదృశ్య మహిళలు, బాలికలను గుర్తించినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గర్భిణీల కోసం 35 బర్త్ వెయిటింగ్ రూమ్‌ల నిర్మాణం, మహిళల ఉపాధి కోసం "వర్క్ ఫ్రం హోమ్" పథకం అమలు వంటి చర్యలను వివరించారు. మహిళలు, బాలికలు అదృశ్యమవుతున్న కేసులు, సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు, ఏజెన్సీ ప్రాంతాల్లో బాల్య గర్భధారణలు పెరుగుతున్న అంశాలు ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు సమాజానికి హెచ్చరికగా పరిగణించాలని సూచించారు. మహిళా భద్రత, సంక్షేమ పథకాల సమర్థ అమలుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని సూచించారు. అంగన్‌వాడీ, ఆరోగ్య, విద్యా శాఖల సమన్వయంతో బాలికల ఆరోగ్యం, పోషణపై దృష్టి సారించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ప్రోత్సాహం, బాల్య వివాహాలు, గర్భధారణ నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వన్ స్టాప్ సెంటర్, 181 హెల్ప్‌లైన్ సేవలను మరింత బలోపేతం చేయాలని చైర్ పర్సన్ ఆదేశించారు. గృహ హింస నిరోధక చట్టం–2005పై విస్తృత ప్రచారం చేపట్టి, రక్షణ అధికారుల నియామకాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. మహిళా సాధికారత, భద్రత, సంక్షేమం అంశాల్లో సమగ్ర చర్యల ద్వారా నంద్యాల జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దవచ్చని అధ్యక్షురాలు ఆశాభావం వ్యక్తం చేశారు. నంద్యాల వంటి వ్యవసాయాధారిత జిల్లాల్లో మహిళల భద్రతకు 'లోకల్ కమిటీ'లు కీలక పాత్ర పోషిస్తాయని, వీటి ఏర్పాటు చట్టపరంగా తప్పనిసరని పేర్కొన్నారు. గృహ హింస చట్టం అమలులో భాగంగా రక్షణ అధికారులను నియమించాలని సుప్రీంకోర్టు ఆదేశాలను గుర్తుచేస్తూ, బాధిత మహిళలకు సమయానుకూల సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, పని ప్రదేశాల్లో మహిళలకు న్యాయం జరిగేలా లైంగిక వేధింపుల నిరోధక చట్టం ( పి ఓ ఎస్ హెచ్) కింద కమిటీలు చురుగ్గా పనిచేయడం అవసరమని వివరించారు. మహిళా భద్రత విషయంలో పోలీసు విభాగం అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఫిర్యాదుపై సున్నితంగా మరియు వేగంగా స్పందించాలని కోరారు. 'శక్తి టీమ్స్' పనితీరును మరింత మెరుగుపరుస్తూ గ్రామీణ స్థాయిలో కూడా వాటి ఉనికిని పెంచాలని సూచించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా పర్యవేక్షణను బలోపేతం చేయడం అత్యవసరమని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా పోక్సో మరియు గృహ హింస కేసుల్లో త్వరితగతిన విచారణ జరిపి బాధితులకు త్వరగా న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు మరియు చట్టాల అమలులో ఎటువంటి ఆటంకాలు లేకుండా మహిళల అభివృద్ధిని సాధించడమేనని తెలిపారు. నంద్యాల జిల్లా ఇప్పటివరకు మంచి పనితీరును కనబర్చిందని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మహిళా కమిషన్ అధ్యక్షురాలు పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి విడిపోయి నంద్యాల జిల్లా ఏర్పడిందని కలెక్టర్ వివరించారు. ఈ జిల్లాలో ఒక పార్లమెంటరీ నియోజకవర్గం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నట్లు తెలిపారు. భౌగోళికంగా ప్రాధాన్యం కలిగిన శ్రీశైలం క్షేత్రం నల్లమల అరణ్యాల మధ్య, కృష్ణా నది తీరాన విరాజిల్లుతూ ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిందని చెప్పారు. అక్టోబర్ 16న భారత ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలాన్ని సందర్శించడం ద్వారా ఈ ప్రాంతానికి భక్తులు, పర్యాటకుల రాక గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. మహిళా, శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి జిల్లాలో మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఎన్ సి డబ్ల్యూ ప్రతినిధి శైలజ సమీక్ష నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తోందని, ఈ కృషిని శైలజ అభినందించినట్లు చెప్పారు. కౌమార దశలో ఉన్న బాలికల ఆరోగ్యం, సాధికారత కోసం "కిషోరీ బాలిక వికాసం" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. అలాగే, జిల్లాలో 1663 అంగన్‌వాడీ కేంద్రాలు కార్యకలాపాలు నిర్వహిస్తూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నాయని తెలిపారు. పిల్లల్లో స్టంటింగ్, వేస్టింగ్ సమస్యలను తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. మహిళల రక్షణకు మౌలిక వసతులు.. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మహిళల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పలు కీలక విభాగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనాథ, నిరాశ్రయ పిల్లల కోసం శిశు గృహం ఏర్పాటు చేసామన్నారు. బాలల రక్షణ కోసం డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు వన్ స్టాప్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక, ఉద్యోగినుల కోసం జిల్లాకు రెండు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ మంజూరయ్యాయని, ప్రస్తుతం అద్దె భవనాల్లో కార్యకలాపాలు ప్రారంభించి, త్వరలో శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించామని అధికారిణి తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే కేసుల సంఖ్య 722 నుండి 500కు తగ్గి గణనీయమైన తగ్గుదల నమోదైందని చెప్పారు. జూన్ 24 తర్వాత వివాహాలు అధికంగా జరిగే అవకాశముండటంతో, అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని మరింత కఠినంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కేవలం కౌన్సెలింగ్ ద్వారా ఆశించిన ఫలితాలు రావడం లేదని, అందువల్ల ఎఫ్ఐఆర్ నమోదు చేయడం వంటి కఠిన చర్యలు కూడా అమలు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ జిల్లా ఏర్పాటైనప్పటి నుండి మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పలు సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు జిల్లాలోని మొత్తం 40 పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక మహిళా హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రతి సోమవారం ప్రత్యేక పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ (పి జి ఆర్ ఎఫ్) నిర్వహిస్తూ మహిళల సమస్యలను వేగంగా పరిష్కరించే చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వుమెన్ పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు సీఐలు, ఇద్దరు ఎస్సైలు మరియు 20 మంది సిబ్బంది సేవలందిస్తున్నట్లు ఎస్పిఇటీవల సంవత్సరాల్లో మహిళలపై జరిగే నేరాల నియంత్రణలో గణనీయమైన పురోగతి కనిపిస్తోందన్నారు. 2024తో పోలిస్తే 2025లో మహిళలపై నేరాలు సుమారు 10 శాతం తగ్గగా, ముఖ్యంగా అత్యాచార కేసులు 60 శాతం వరకు తగ్గాయన్నారు. జిల్లాలో శక్తి బృందాలు ( శక్తి టీం) కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. మొత్తం ఆరు బృందాలు పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో పర్యటిస్తూ మహిళా రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదనంగా, నేరాలు జరిగే అవకాశమున్న హాట్‌స్పాట్ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ అప్రమత్తత పెంచుతున్నామన్నారు.

# గడివేముల పాత బస్టాండ్ లో ఇరుక్కుపోయిన ఆర్టీసీ బస్సు

పండగ వేల ప్రయాణం ఆగిపోయింది





గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

గడివేముల పాత బస్టాండ్ లో చాలా రోజులుగా గుంత ఏర్పడి ట్రాఫిక్ అంతరాయము ఏర్పడింది కానీ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు ఇక్కడ ప్రయాణం చేయాలంటే భయపడి ట్రాఫిక్ సమస్యలతో అంతరాయం ఎప్పుడు చూసినా నిరంతరం రద్దీగా ఉండే ప్రాంతంలో గతంలో కూడా చిన్న చిన్న వాహనాలు మనుషులు కిందపడి దెబ్బలు తిన్న దాఖలాలు చాలా ఉన్నాయి, బస్టాండ్ మురుగు కాలువ పైన ఉన్న సిమెంట్ బెడ్ కృంగి పోవడంలో ప్రయాణంలో అంతరాయం ఏర్పడింది ఉగాది పండుగ వేళ ఇక్కడికి ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వస్తూ ఉంటారు కానీ పండగ రోజైన మోక్షం లభించే విధంగా ప్రజలను ప్రాణాలు కాపాడి అధికారులు రోడ్డు మరమ్మత్తును గుంతను వెంటనే నిర్మాణం చేపడితే బాగుంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడికి ప్రతినిత్యము భారీ వాహనాలు జిందాల్ పరిశ్రమ నుంచి రాకపోకలు సాగిస్తుంటాయి ఈ గ్రామంలో వెళ్ళటానికి భారీ వాహనాలకు అనుమతి లేకుండా వారు ఇష్టానుసారంగా వెళ్లి అక్కడ రోడ్లను దెబ్బ తీసే విధంగా వాహనాలు ప్రయాణం సాగిస్తున్నారు,ఇప్పటికైనా అధికారులు జిల్లా యంత్రాంగము స్పందించి గడివేముల మీద రాకపోకలను నిలుపుదల చేసి వారు నిర్మించుకున్న జిందాల్ పరిశ్రమ నుండి వెంకటేశ్వరపురం రోడ్డు వరకు నిర్మించిన రోడ్డు మార్గంగా వెళ్లాలి కానీ నిబంధనలకు విరుద్ధంగా గడివేముల మిడుతూరు మీదుగా వాహనాలు వెళ్లడం వలన రహదారులు చాలావరకు చెడిపోయి గుంతలు ఏర్పడి అందులో చిన్న చిన్న వాహనాలు ఉద్యోగస్తులు రాకపోకలకు సాగిస్తున్నప్పటికీ వీటి వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి ,ఇప్పటికైనా అధికారులు స్పందించి గడివేముల పాత బస్టాండ్ లోని డ్రైనేజ్ బెడ్ ను నిర్మాణం చేపడితే పండుగ చాలా బాగుంటుంది అని ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని గ్రామ మండల ప్రజలు కోరుచున్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యకర్త మృతికి నివాళి



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఆవుల పెద్ద వెంకట గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం ఆయన భౌతికకాయానికి తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దహన సంస్కారాలకు వారి కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# నాగలాపురం గ్రామంలోని ఆర్టీసీ బస్ షెల్టర్ దగ్గర బస్సులను ఆపాలి,(సిపిఎం)

గూడూరు పల్లెవెలుగు మార్చి 18



నాగలాపురం గ్రామంలోని ఆర్టీసీ బస్ షెల్టర్ దగ్గర బస్సులను నిలపడం లేదని, బస్సులను నిలుపే విధంగా చర్యలు తీసుకోవాలని నాగలాపురం సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధువారం కర్నూలు జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో అధికారులకు సిపిఎం నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే, మోహన్, నాగలాపురం కార్యదర్శి రవి అయ్యన్న ప్రతాప్ లు మాట్లాడుతూ, నాగలాపురం గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అనేక సంవత్సరాలుగా బస్ షెల్టర్ దగ్గర బస్సులు ఆగేవని, బస్టాండ్ తో పాటు సుంకలా పరమేశ్వరి గుడి ముఖ ద్వారం దగ్గర కూడా బస్సులు ఆగేవని, ఈ మధ్యకాలంలో నూతనంగా బస్ షెల్టర్ను ఆర్టీసీ వారు నిర్మించారానీ, కానీ ఈ మధ్యకాలంలో ఆర్టీసీ బస్ షెల్టర్ దగ్గర బస్సులు నిలపకుండగా వెళుతున్నాయని, కేవలం ముఖ ద్వారం దగ్గర మాత్రమే బస్సులను నిలుపుతున్నారని,అక్కడే ప్రయాణికులను బస్సులో ఎక్కించుకోవడం దించడం చేస్తున్నారని, బస్టాండ్ పరిసరాల్లో ఉన్నటువంటి ప్రజలు ప్రయాణంచేయాలంటే ముఖ ద్వారం దగ్గరకు వచ్చి బస్సు ఎక్కడానికి ఇబ్బందులు పడుతున్నారని, అందులో ముసలి వారు చిన్న పిల్లలు మరింత ఇబ్బందులకు గురవుతున్నారని, బస్టాండ్ పరిసరల ప్రజలు బస్టాండులో బస్సులో నిలపాలని బస్సు డ్రైవర్లను మొరపెట్టుకున్న బస్సు డ్రైవర్లు స్పందించడం లేదని ప్రజలు సిపిఎం పార్టీ దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఇప్పటికైనా జిల్లా ఆర్టీసీ అధికారులు స్పందించి నాగలాపురం గ్రామంలోని ఆర్టీసీ బస్ షెల్టర్ దగ్గర బస్సులను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని, ఆయన అన్నారు,అనంతరం వినతి పత్రాన్ని ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలోఎజ్శీ శ్రీనివాసులు అందజేయడం జరిగింది, కార్యక్రమంలో నాగలాపురం సిపిఎం నాయకులు సత్యాలు, శేఖర్, సుంకన్నలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టులకు రూ.70 లక్షలు విరాళం

తిరుపతి : టీటీడీ ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు బుధవారం రూ.70 లక్షలు విరాళంగా అందింది. నెల్లూరు జిల్లాకు చెందిన శంకర్ ఎంటర్ ప్రైజెస్ అధినేత జయశేఖర్ రూ.10 లక్షలు, చిత్తూరుకు చెందిన బాలాజీ ప్యాకింగ్ ఇండస్ట్రీస్ రమేష్‌బాబు రూ.10 లక్షలు, వినాయక ఫౌల్ట్రీఫాం అధినేత రాధ శ్రీనివాసులు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. చిత్తూరు జిల్లా కొటార్లపల్లికి చెందిన మంజునాథ్ రూ.10 లక్షలు, శ్రీవారి ఫౌల్ట్రీఫాం అధినేత హేమాద్రి రూ.10 లక్షలు, ఫౌల్ట్రీఫాం అధినేత రవికుమార్ రూ.10 లక్షలు, పలమనేరుకు చెందిన ఎస్ఆర్ఎస్ ఎంటర్ ప్రైజెస్ అధినేత పురుషోత్తం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు విరాళం డీడీలను తిరుపతిలోని ఈవో బంగ్లాలలో టీటీడీ ఈవో ఎం.రవిచంద్రకు అందజేశారు.

## పరువు కోసం యువకుడి ఆత్మహత్య



బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 18 :

పరువు కోసం పాకులాడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకుని నిండు నూరేళ్ల జీవితాన్ని బలి చేసుకున్నాడు. ఈ సంఘటనకు సంబంధించి న పూర్వాపరాలు ఈ విధంగా ఉన్నాయి. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కడమలకాలువ గ్రామానికి చెందిన తలారి రాముడు భార్య ఐదు సంవత్సరాల క్రితం అదే గ్రామానికి చెందిన మాల బాలేష్ అనే వ్యక్తితో ఇంటి నుండి వెళ్లిపోయిందని తెలుస్తోంది. కొంతకాలానికి తిరిగి మరలా ఒక నెల కిందట ఆమె ఇంటికి వచ్చినదని ఎస్ఐ జగన్మోహన్ పేర్కొన్నారు. అప్పటినుండి ఆమె కుమారుడు వెంకటేశ్వర్లు తరచూ తన తల్లితో గొడవ పడుతూ ఉండేవాడని ఎస్సై తెలిపారు. తన తల్లి అనవసరంగా తిరిగి గ్రామానికి రావడం వల్ల గ్రామంలో మా పరువు పోయింది అంటూ తరచూ మదనపడుతూ తన తల్లితో రోజు గొడవ పడుతూ ఉండేవాడని ఎస్ఐ తెలిపారు. పరువు పోవడం వల్ల ఇంట్లో ఉండటం కంటే చనిపోవడమే మేలని అనుకుంటు బుధవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరివేసుకొని చనిపోయాడు అని ఎస్ఐ తెలిపారు. అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్ఐ వివరించారు.

## బండిఆత్మకూరులో పట్టపగలు చోరీ

బండిఆత్మకూరు పల్లెవెలుగు మార్చి 18:

బండిఆత్మకూరు లో బుధవారం పట్టపగలు చోరీ జరిగింది.స్థానికుడైన మీడుతూరి శ్రీనివాసులు తన భార్య లైసమ్మతో కలసి తన ఇంటికి తాళంవేసి తాళంచెవిని ఇంటిబయట ఉన్న కిటికీలో పెట్టి పొలం వెళ్లారు.తిరిగి ఉదయం 10.50ప్రాంతంలో ఇంటి వద్దకు వచ్చే సరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తమ ఇంటిలోనుండి బయటకు వస్తున్న విషయాన్ని భార్యాభర్తలు గుర్తించారు.ఎవరు నువ్వు, మా ఇంటిలోనుండి ఎందుకు వస్తున్నావు,అని అడిగేలోపలే సదరు వ్యక్తి పారిపోయినాడు. శ్రీనివాసులు ఇంట్లోకి వెళ్లి చూడగా,బీరువాలో ఉన్న సుమారు ఒకటి పాయింట్ ఐదు తులాల బంగారు నక్లీసు తో పాటు 30 వేల రూపాయల నగదు మాయమైనదని ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఎస్ ఐ జగన్మోహన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పథకం ప్రకారమే చోరీ బండిఆత్మకూరు లో మిద్దూరి శ్రీనివాసులు ఇంటిని ఒక పథకం ప్రకారమే చోరీ చేసాడని కథనాలు వినిపిస్తూ ఉన్నాయి. నిందితుడు గత మూడు రోజుల నుండి ఈ ప్రాంతంలో తిరిగాడని స్థానికులు కొందరు పెట్టుకొంటూ వు న్నారు. మొదటి రోజు ఇల్లు బాడుగకు కావాలని ఆ ప్రాంతంలో కొందరు మహిళలను అడిగాడని చెబుతున్నారు. రెండవ రోజు రజకులు ఎవరైనా ఇక్కడ ఉన్నారా అని వాకబు చేసాడని కూడా అంటున్నారు.ఈ క్రమంలోనే శ్రీనివాసులు ఇంటికి తాళం వేయకుండానే పొలం వెళుతున్నాడన్న విషయాన్ని నిందితుడు గుర్తించి ఉంటాడని పలువురు భావిస్తున్నారు. బుధవారం నాడు తాపీగా ఇంట్లోకి ప్రవేశించి తన పని కానిచ్చాడు. అప్పటికే పొలం నుండి ఇంట్లోకి వస్తున్న శ్రీనివాసులు ఆ వ్యక్తిని గుర్తించేసరికే పల్సర్ వాహనం పై ఉడా యించాడు. బుధవారం సాయంత్రం క్లూస్ టీమ్ బృందం వచ్చి ఈ ప్రాంతా న్ని పరిశీలించి వెళ్లారని తెలుస్తోంది.అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త గా ఉండాలని పోలీసులు పదే పదే హెక్షరిస్తునప్పటి ప్రయోజనం లేకుండా పోతూవుంది.

## ప్యాపిలిలో ఘనంగా 'కోట్ల' వారి ఇఫ్తార్ విందుస్వయంగా వడ్డించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి





పల్లె వెలుగు -ప్యాపిలి

పట్టణంలోని జామియా మస్జిద్ ప్రాంగణంలో బుధవారం సాయంత్రం 'కోట్ల' కుటుంబం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు. మత సామరస్యం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ విందులో ఎమ్మెల్యే కోట్ల స్వయంగా ముస్లిం సోదరులకు భోజనాలు వడ్డించి తన ఆత్మీయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత సామరస్యానికి, సోదరభావానికి ఇఫ్తార్ విందులు వేదికలని కొనియాడారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన ఆకాంక్షించారు.తరలివచ్చిన ముస్లిం సోదరులు ఈ విందులో ప్యాపిలి పట్టణంలో వందలాది మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు. తమతో కలిసి భోజనం చేస్తూ, స్వయంగా వడ్డించిన ఎమ్మెల్యే కోట్ల సరళతను చూసి వారు హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల పట్ల ఆయన చూపిస్తున్న ప్రేమకు ముస్లిం పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సీ ఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి,ఖాజాపీర్, టి శ్రీనివాసులు,రాజా నారాయణ మూర్తి, సుదర్శన్, కొంగనపల్లి మధు, ప్రసాద్ రెడ్డి, ఆర్ ఈ నాగరాజు, రామ్మోహన్, నాగేంద్ర,చల్లా వీర వెంకటేష్, రమేష్, మధు,పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డోన్ లో దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి





పల్లె వెలుగు -డోన్

దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "దివ్యాంగ శక్తి" పథకాన్ని డోన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ బస్సు సర్వీసులను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 11.16 లక్షల మంది దివ్యాంగులకు ఉగాది పండుగ కానుకగా ఈ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులు ఇకపై ఉచితంగా ప్రయాణించవచ్చు. సహాయకులకు దివ్యాంగులతో పాటు ప్రయాణించే సహాయకులకు టికెట్ ధరలో 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. దీనివల్ల మొత్తం 12.76 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలనే కాకుండా, ఇవ్వని హామీలను కూడా నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తోంది. దివ్యాంగుల రోజువారీ ప్రయాణ అవసరాలను సులభతరం చేస్తూ, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికే ఈ నిర్ణయం తీసుకున్నాం. వారి స్వతంత్ర జీవనానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుంది," అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో దివ్యాంగుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెడతామని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, ఫణి రాజ్, శ్రీనివాసులు, డి ఎం చలపతి, స్థానిక నాయకులు, ఆర్టీసీ అధికారులు దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

యువ నాయకుడు బుగ్గన అమర్నాథ్ రెడ్డి.

బేతంచెర్ల మార్చి18(పల్లెవెలుగు ):--

సకల శుభాలకు ఆతిథ్యం తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినమని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, యువ నాయకుడు బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి అన్నారు. షడ్రుచుల సమాహారమే ఉగాది అన్నారు. చరిత్ర ప్రకారం బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించింది, శాలివాహనశకం ప్రారంభమైంది, శ్రీ మహావిష్ణువు మత్స్యావతారాన్ని ధరించింది, శ్రీరామచంద్రుడికి పట్టాభిషేకం జరిగింది, ధర్మరాజుకు కిరీట ధారణ చేసింది వీటన్నింటికీ ఉగాది రోజునే జరిగిందని పురాణాలు చెప్తున్నాయన్నారు. తీపి, చేదు కలగల్పిందే జీవితం. కష్టం, సుఖం ఉంటేనే నిజమైన జీవితమని ఆ జీవితంలో ఆనందోత్సాహాలని పూయించేందుకు వచ్చేదే ఉగాది అన్నారు. జీవితం అంటే సకల అనుభూతుల మిశ్రమమని, స్థిత ప్రజ్ఞత అలవరచుకోవడమే వివేకి లక్షణమని, అదే ఉగాది సందేశమన్నారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభింబించేలా, సంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయుర ఆరోగ్యాలతో, సిరి



సంపదలతో, విజయాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

## గూడూరు నగర పంచాయతీకి ప్రత్యేక అధికారి (స్పెషల్ ఆఫీసర్ )గా ఆర్డీవో సందీప్ కుమార్

గూడూరు పల్లెవెలుగు మార్చి 18



గూడూరు నగర పంచాయతీ నందు పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో, ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రెవెన్యూ డివిజనల్ అధికారులు ఆర్డీవో కేదారి సందీప్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గూడూరు నగరపంచాయతి కౌన్సిల్ పరిపాలన ముగిసినందున ప్రభుత్వం ఆదేశాల మేరకు, కేదారి సందీప్ కుమార్ బుధవారం గూడూరు నగర పంచాయతీకి ప్రత్యేక అధికారి (స్పెషల్ ఆఫీసర్ )గా నియమితులై బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి నుండి గూడూరు నగర పంచాయతీకి సంబంధించిన పరిపాలనా మరియు అభివృద్ధి కార్యక్రమాలు, నిర్ణయాలు అన్నీ ఆయన ఆధ్వర్యంలో నిర్వహించబడును. కౌన్సిల్ స్థానంలో ప్రత్యేక అధికారిగా ఆయన అన్ని విధుల నిర్వహణ మరి ఈ పరిణామాలు వచ్చే మున్సిపల్ ఎన్నికల వరకు కొనసాగుతాయని నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు తెలిపారు.

## ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరం విజయవంతం



రాయపోల్ : సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరం (వీవస్త్రుఘ ఎముఘశ్రీష్ట్ర ఝుఎజూ) నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో మొత్తం 127 మంది వివిధ అనారోగ్య సమస్యలు ఉన్న వారు పరీక్షలు చేయించుకున్నారు. స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ లుబనా, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ నరేష్ , కంటివైద్య నిపుణులు డాక్టర్ కావ్య, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ షేఫిన్, దంత వైద్య నిపుణులు డాక్టర్ ప్రసాద్ , సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ రేష్మి వైద్య పరీక్షలు నిర్వహించారు.

## హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్





గడివేముల మార్చి 18 పల్లె వెలుగు

మండలం పరిధిలోని గడిగరేవుల గ్రామానికి చెందిన ఆవుల శ్రీనివాసులు కనబడుటలేదు అని మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన గడివేముల పోలీసులు.బుధవారం విలేకరుల సమావేశంలో సీఐ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాలు మృతుడి భార్య వరలక్ష్మి (33) ప్రవర్తన పై అనుమానంతో వరుసకు మామ అయిన ఆవుల వెంకటేశ్వర్లతో (45) అక్రమ సంబంధం ఉన్నట్లు గుర్తించామని,మృతుడు తాగిన మత్తులో తరచూ భార్య వరలక్ష్మి కి,వెంకటేశ్వర్లకు ఉన్న అక్రమ సంబంధం గురించి గొడవ పడుతూ ఉండటంతో భార్య వరలక్ష్మి భర్త శ్రీనివాసులను ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని అతడి తలను గోడకు వేసి బలంగా కొట్టడంతో అతడు స్పృహ తప్పి పడిపోయిన తరువాత వెంకటేశ్వర్లకు ఫోన్ చేసి పిలుచుకోని కొన ఊపిరితో ఉన్న అతని గొంతు నులిమి చంపి దేవాలయంలో ఉన్న ఆసిడ్ తీసుకువెళ్లి అతనిపై పోసి కాల్చి చంపామని ముద్దాయిలు తహసిల్దార్ దగ్గర నేరాన్ని అంగీకరించారు అని తెలిపారు.ముద్దాయిలు తెలిపిన నేర ఒప్పందాల స్టేట్మెంట్ ను గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి వద్ద హాజరు పరుచగా,కేసు దర్యాప్తు చేపట్టి ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు నేరం చేసిన స్థలంలో మృతుడు ఆవుల శ్రీనివాసులు కు చెందిన ఎముకలు,పుర్రె యాసిడ్ క్యాన్ ను స్వాధీనం చేసుకొని ముద్దాయిలను రిమాండుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం పంట బీమా సబ్సిడీ కల్పించాలి

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ**

**రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి,**

**నందవరం పల్లె వెలుగు మార్చి 18**



నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి మాట్లాడుతూ గత వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో రైతుల సంక్షేమం ప్రధాన ప్రాధాన్యత భావించి ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి ₹13,000 నేరుగా ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం వలన చిన్న సన్నకారు రైతులకు పంటల కోసం అవసరమైన విత్తనాలు, ఎరువులు మరియు ఇతర వ్యవసాయ ఖర్చులను ఉపయోగపడే విధంగా రైతుల ఆదాయాన్ని స్థిరంగా ఉంచడం, కుటుంబాల ఆర్థిక భద్రతను పెంచడం, పంటలకు మద్దతు ఇవ్వడం ఈ పథక లక్ష్యాలు. ఇది ఒక ప్రత్యేకమైన ఆర్థిక మద్దతుగా రైతుల జీవితానికి ప్రత్యక్ష ప్రభావం చూపింది. అని ఆయన అన్నారు.బి ప్రతి గ్రామంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు రైతుల సంక్షేమం, పంటల అభివృద్ధికి కీలకంగా మారాయి. ఈ కేంద్రాలు రైతులకు సమగ్ర సేవలను అందించి, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ఆర్థిక, మార్కెట్ మరియు ప్రభుత్వ పథకాల సమాచారంతో శక్తివంతం చేస్తాయి. రైతు భరోసా కేంద్రాలు పంటల సాగులో ఆధునిక సాంకేతిక పద్ధతులు, ఎరువులు, విత్తనాలు, పంట రోగనిరోధక చిట్కాలు, సస్య రక్షణ విధానాలు అందిస్తాయి. రైతులు గోధుమ, బియ్యం, మిరప, పప్పు వంటి ప్రధాన పంటలతో పాటు తక్కువ తెలిసిన, లాభదాయకమైన పంటలపై కూడా సలహాలు పొందగలుగుతున్నారు. బికేంద్రాల్లో రైతులు అన్ని ప్రస్తుత ప్రభుత్వ పథకాల గురించి పూర్తి సమాచారం పొందగలుగుతున్నారు. రైతు భరోసా, ఎరువుల సబ్సిడీ, రుణ సహాయం, పంట ఇన్సూరెన్స్ ంఎష్ట్రవఎవం, సాగు ఖర్చుల సాయం వంటి పథకాల ద్వారా రైతులు తక్షణ సాయం, రుణాలు, సబ్సిడీలను సులభంగా పొందవచ్చు. రైతు భరోసా కేంద్రాలు పంటలకు సరైన మార్కెట్ ధరలు, విక్రయ మార్గాలు, దగ్గర ప్రాంతీయ మార్కెట్లు, ఆన్‌లైన్ మార్కెటింగ్ విధానాలు వంటి సమాచారం అందిస్తాయి. దీనివల్ల రైతులు తమ ఉత్పత్తులను న్యాయమైన ధరల్లో అమ్మి ఆదాయాన్ని పెంచగలుగుతున్నారు. కేంద్రాలు ఆర్థిక సహాయం మరియు గైడెన్స్ కూడా అందిస్తున్నాయి. బ్యాంక్ రుణాలు, ఆర్థిక సలహాలు, ఆన్‌లైన్ ఫారమ్‌లు ద్వారా రైతులు ఆర్థికంగా పటిష్టంగా ఉండి, పంటల కోసం అవసరమైన పెట్టుబడిని సులభంగా పొందగలుగుతున్నారు. ప్రకృతి సమస్యలు, పొలాల నష్టం, వర్షపాతం, ఖరీఫ్/రబీ సీజన్‌లో పంటల రక్షణకు తక్షణ సూచనలు, సహాయక సమాచారం కూడా రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయి. అవసర సమయంలో తక్షణ సహాయం అందడం ద్వారా రైతుల పంటలు, సంపద రక్షణ పొందుతాయి. ఈ విధంగా రైతు భరోసా కేంద్రాలు సమయం, ఖర్చు ఆదా, పంటల దిగుబడి పెంపు, ప్రభుత్వ సేవలను సులభంగా పొందడం వంటి అనేక ప్రయోజనాలు అందిస్తాయి. ప్రతి రైతు నాణ్యమైన సమాచారం ద్వారా మెరుగైన నిర్ణయాలు తీసుకుని వ్యవసాయ ప్రక్రియలో అవరోధాలను తగ్గించవచ్చు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు ప్రతి గ్రామంలో రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం, పంటల దిగుబడి పెంపు మరియు సమగ్ర వ్యవసాయ అభివృద్ధికి కీలకపాత్ర పోషిస్తున్నాయి. ప్రకృతి విపత్తులు, తుపాన్లు, ఎండ, వరదలు వంటి పరిస్థితులలో రైతులు ఎదుర్కొనే సమస్యలను తగ్గించడానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించింది. రైతులు పంట నష్టాన్ని ఎదుర్కోవకుండా, తక్షణమే నష్ట పరిహారం పొందగలిగే విధంగా చర్యలు తీసుకోవడం ద్వారా వ్యవసాయ రంగం సుస్థిరంగా కొనసాగింది. అలాగే, రైతుల పంటల, నేల మరియు సాగు పద్ధతులపై ఆధునిక సాంకేతిక సూచనలు అందించడం ద్వారా ఉత్పత్తి సామర్థ్యం పెరిగింది. ఈ సాంకేతిక మార్గదర్శకతలో మెరుగైన విత్తన రకాలు, మట్టి పరీక్షలు, జవళి పద్ధతులు, నీటి సమర్థవంతమైన వినియోగం, ఫలితాల మెరుగుదల వంటి అంశాలు రైతులందరికీ అందించబడ్డాయి. రైతుల ఉత్పత్తులను మార్కెట్ & స్టోరేజ్ సౌకర్యాలు ద్వారా నేరుగా అమ్మే అవకాశాలు పెరిగాయి. గోదాములు, శీతల నిల్వలు రైతుల పంట నష్టాన్ని తగ్గించడంలో కీలకంగా పని చేశాయి. భూమి హక్కులను రక్షించడానికి, ఏకైక రైతుల భూమి పత్రాలను డిజిటల్ రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు చేయడం ద్వారా భూమి మోసాలు, హక్కుల విరోధాలను నివారించడం జరిగింది. భూమి హక్కుల రక్షణతో రైతులు తమ ప్రాపర్టీపై పూర్తి హక్కును నిలిపుకోగలిగారు. వ్యవసాయ బీమా పథకం ద్వారా పంట నష్టం, ప్రకృతి విపత్తుల సందర్భంలో రైతులకు కవర్ అందించడం జరిగింది. ప్రభుత్వ సబ్సిడీతో బీమా రుసుములు తక్కువగా ఉండటం, చిన్న రైతులకూ బీమా పొందడం సులభం అయ్యింది. ఈ విధానం ద్వారా రైతులు ఆర్థిక భయంకర పరిస్థితులలోనూ సురక్షితం అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నీటి సమర్థవంతమైన వినియోగం కోసం చెరువులు, కుంటలు, డ్రిప్ మరియు స్ప్రింక్లర్ ఇరిగేషన్ వ్యవస్థలు ఏర్పాటు చేసింది. ఇవి పొడి కాలంలో నీటి సరఫరాను నిలిపి, పంటల నష్టాన్ని తగ్గించడంలో, పంట దిగుబడిని పెంచడంలో సహాయపడ్డాయి. అలాగే, రైతులు పంటల మార్కెట్ విలువలను, సకాలంలో అమ్మకానికి సంబంధించిన సమాచారం పొందడానికి డిజిటల్ మార్కెట్ ప్లాట్‌ఫార్మ్‌లు అందుబాటులోకి వచ్చినాయి. వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రతికూల పరిస్థితులను తొలగించడమే కాక, వ్యవసాయ రంగాన్ని ఆధునికత, సాంకేతికత మరియు ఆర్థిక సుస్థిరతతో సమర్థవంతం చేసింది. రైతులు మరింత స్వతంత్రంగా, ఆదాయాన్ని పెంచుకుంటూ, సంపూర్ణ భద్రతలో వ్యవసాయం కొనసాగించగలిగే పరిస్థితిని సృష్టించడం ఈ ప్రభుత్వ పాలన విజయంగా భావించబడింది. 2024 ఎన్నికల్లో కూటమి టీడీపీ ప్రకటించిన ప్రధాన హామీలలో రైతులు మొదటిది. ఎన్నికల ప్రచారంలో పెద్ద సంఖ్యలో హామీలు ఇచ్చి, రైతులకు ఆర్థిక సహాయం, పంటల భీమా, ఇంధన సబ్సిడీలు, రుణ సౌకర్యం వంటి పథకాలను అందిస్తామని చెప్పినప్పటికీ, వాస్తవ పరిస్థితులు పూర్తిగా విఫలమై ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల్లో కూటమి టీడీపీ ప్రధాన హామీలలో మొదటి హామీ రైతులకు ఆర్థిక భరోసా ఇవ్వడం. ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం ప్రతి రైతుకు ఆర్థిక సహాయం, పంటల భీమా, ఇంధన సబ్సిడీలు, రుణ సౌకర్యం వంటి పథకాలను అందిస్తామని ప్రకటించింది. అయితే, అధికారిక నివేదికలు మరియు ప్రభుత్వ సర్వేల ఆధారంగా ఈ హామీలు వాస్తవంలో పూర్తిగా అమలు కాలేదని తేలింది. కూటమి ప్రభుత్వం 46.8/లక్షల రైతులకు ప్రతి సంవత్సరం ₹20,000 ఆర్థిక మద్దతు (రైతు భరోసా) ఇవ్వాలని హామీ ఇచ్చింది. రైతులు ఈ హామీపై అత్యంత ఆశతో ఎదురుచూశారు. కానీ, ఆర్థిక మద్దతు ఇప్పటికీ సమయానికి ఖాతాల్లో జమ కాలేదు. అధికారిక ఫలితాల ప్రకారం, డబ్బులు ఆలస్యంగా వచ్చాయి, కొందరికి మాత్రం ఇంకా లబ్ధి అందలేదు. ఈ ఆలస్యం, ఫార్మ్ ఫీల్డ్ లోపాలు, నిధుల పంపిణీలో సాంకేతిక లోపాలు ప్రధాన కారణాలు. హామీ ప్రకారం మొత్తం ₹20,000ను మూడు విడతలుగా ఇవ్వాలని నిర్ణయించారు. మొదటి విడత ₹7,000 జూన్ నెలలో జమ చేయాలని ప్రకటించబడింది, కానీ కేంద్ర, రాష్ట్ర ఆర్థిక రికార్డుల ప్రకారం, ఈ విడతలో సగానికి మాత్రమే లబ్ధి అందింది. రెండవ విడత ₹7,000 అక్టోబర్‌లో జమ కావాలని చెప్పబడింది, కానీ అధికారిక లిస్టుల ఆలస్యంగా సృష్టించడం, అర్హతల నిర్ధారణలో లోపాలు కారణంగా చాలా రైతులకు ఇంకా లబ్ధి అందలేదు. మూడవ (చివరి) విడత ₹6,000 కూడా నిధుల కొరత మరియు అమలులో పద్ధతుల లోపాల కారణంగా ఇంకా చాలా రైతులకు అందలేదు. ఫలితంగా, చిన్న మరియు మధ్యస్థాయి రైతులు పంటలకు కావాల్సిన బియ్యం, ఎరువులు, విత్తనాలు సమయానికి కొనుగోలు చేయలేకపోయారు. ఇది కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాకుండా, రైతుల జీవననిర్వహణ, కుటుంబ ఆర్థిక పరిస్థితి, పంటల రాబడిపై నేరుగా ప్రతికూల ప్రభావం చూపింది. రైతు భరోసా పథకం అధికారికంగా ప్రకటించినప్పటికీ, అమలు ప్రక్రియలో అనేక లోపాలు, అధికారులు మధ్యస్థి లోపాలు, ఫీల్డ్‌లో వాస్తవం లోపాల కారణంగా ఈ హామీ నిజంగా అమలు కాలేదు. పంచాయతీ, జిల్లాల వ్యవసాయ శాఖ నివేదికలు మరియు ఆర్థిక మంత్రిత్వ శాఖ డేటా ఈ లోపాలను స్పష్టంగా చూపుతున్నాయి. పంటల రాబడి 1015% తగ్గడం, వ్యవసాయ వ్యయాలు 2025% పెరగడం, రైతుల అప్పులు పెరగడం. ఈ కారణంగా చిన్న, మధ్యస్థాయి రైతులు ఆర్థికంగా తీవ్ర కష్టంలో పడుతున్నారు. ప్రతి విడత ఆలస్యంగా వచ్చిన కారణంగా రైతుల జీవితనిర్వహణ, పంటల సమయానుసార పరిస్థితులు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ పరిస్థితి కూటమి ప్రభుత్వానికి ఒక పెద్ద ప్రశ్నార్థకం: ఇచ్చిన హామీలను సమయానికి అమలు చేయలేకపోయారని, రైతుల నష్టం ఎవరు భరిస్తారు? ప్రజలకు రైతుల సమస్యలు అర్థమయ్యే విధంగా, ఈ అసమగ్రతను తక్షణమే సరిచేయడం అత్యవసరం. కూటమి ప్రభుత్వం తక్షణమే తీసుకోవలసిన చర్యలు: ప్రతి అర్హ రైతుకు తక్షణం ఆర్థిక మద్దతు అందించడం, లబ్ధి అందని రైతుల సమస్యలను మధ్యస్థి లేకుండా పరిష్కరించడం, రాబడికి నష్టపోయిన రైతులకు అదనపు మద్దతు ఇవ్వడం. కూటమి టీడీపీ హామీలు మాటల్లోనే కాకుండా, వాస్తవ పరిస్థితుల్లో ప్రతి రైతుకు లబ్ధి అందించడం, రైతుల ఆర్థిక భరోసాను పునరుద్ధరించడం అత్యవసరమైన అవసరం. లేకపోతే, ఈ హామీలు రైతుల సంక్షేమానికి నిజమైన మార్గాన్ని చూపలేవు.

# కర్నూలు జిల్లా ప్రజలకు ఉగాది , రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు జిల్లా ప్రజలకు ఉగాది , రంజాన్ పండుగల శుభాకాంక్షలను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ మాట్లాడుతూ...“ శ్రీ పరాభవ నామ” ఉగాది తెలుగు ప్రజల నూతన సంవత్సర ఆరంభాన్ని సూచించే శుభపర్వదినమని పేర్కొన్నారు.రంజాన్ పండుగ పరస్పర స్నేహభావం, సహనానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. కర్నూలు జిల్లా ఎల్లప్పుడూ మత సామరస్యానికి ప్రతీక గా ఉంటుందన్నారు. జిల్లా ప్రజలు ఈ పండుగలను ప్రశాంతంగా, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మరోసారి జిల్లా ప్రజలకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుభాకాంక్షలు తెలియజేశారు .



# మా సమస్యల మాటేమిటి ఎందుకీనిర్లక్ష్యం -బి టి ఏ కర్నూలు సూటి ప్రశ్న




**ఆదోని (పల్లె వెలుగు)**



రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఈరోజు ఆదోని మండల కేంద్రంలో బి టి ఏ కర్నూలు జిల్లా శాఖ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేయడం జరిగింది. తక్షణమే 30% ఐర్ ప్రకటించి పి ఆర్ సి కమిటీ ని నియమించాలని జిల్లా అధ్యక్షులు భాస్కర్ అన్నారు. అలాగే సీనియర్ నాయకులు జయరాం మాట్లాడుతూ అధికారం లోకి రాకముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు పెండింగ్ లో ఉన్న 4 డి ఎ లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు 2010 కంటే ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయించా లన్నారు పెండింగ్ పెన్షన్ బకాయిలు చెల్లింపులు కొరకు కార్యాచరణ ప్రకటించాలన్నారు లేని పక్షంలో పెద్దఎత్తున బి టి ఏ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు అన్నారు ఇప్పటికైనా పాలకులు మేల్కొని ఉపాధ్యాయులు సమస్యలు మీద దృష్టి సారించి పరిష్కరించాలని హితవు పలికారు. అనంతరం తహసీల్దార్ వినతి పత్రము అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభుదాస్, రవి,లక్ష్మన్న, కేశన్న, నవీన్, రామకృష్ణ, చిరంజీవి, రాము,రామస్వామి,నాగరాజు, ఈశ్వరయ్య, రామన్న, మహేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరీమణులకు ‘కోట్ల‘ తోఫా: ప్యాపిలిలో రంజాన్ కానుకల పంపిణీ





**పల్లె వెలుగు -ప్యాపిలి**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్యాపిలి పట్టణంలో డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. పట్టణంలోని దాదాపు 100 మంది పేద ముస్లిం సోదరీమణులకు ఆయన రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రంజాన్ మాసం త్యాగం, దానం మరియు సానుభూతి వంటి గొప్ప విలువలను సమాజానికి నేర్పిస్తుందని అన్నారు. పేద కుటుంబాలకు తోడ్పాటు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ఈ చిన్నపాటి సాయం ముస్లిం సోదరీమణులకు పండుగ సమయంలో కొంత మేర ఉపశమనం కలిగిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంహెచ్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్,ఖాజాపీర్, మత్తు బాబాసాహెబ్, టి శ్రీనివాసులు, సుదర్శన్, కొంగనపల్లె మధు, ఆర్ ఈ నాగరాజు, రాంమోహన్,నాగేంద్ర, చల్లా వీర,ఎస్కె వలి, వెంకటేష్,చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జలదుర్గం గ్రామస్తుల దాహార్తి తీరనుంది: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి





పల్లె వెలుగు -ప్యాపిలి

ప్యాపిలి మండల గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షితమైన పరిశుభ్రమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం ప్యాపిలి మండలంలోని జలదుర్గం గ్రామంలో వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ ట్రయల్ రన్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గోరుకల్ రిజర్వాయర్ నుండి జలదుర్గం గ్రామానికి శుద్ధి చేయబడిన తాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టును తలపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ఈ వాటర్ గ్రిడ్ పథకం ద్వారా జలదుర్గం గ్రామ ప్రజలకు నిరంతరంగా, నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమన్నారు. గతంలో ఉన్న నీటి కొరత సమస్యకు ఈ ప్రాజెక్టుతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. గోరుకల్ రిజర్వాయర్ నీటిని శుద్ధి చేసి ప్రజలకు అందించడం వల్ల ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సౌకర్యాన్ని గ్రామస్తులందరూ బాధ్యతగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎం ఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, సీమ సుధాకర్ రెడ్డి, సుదర్శన్, ఆర్ ఈ నాగరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటం,మంచి విద్య పొందటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ఎమ్మెల్యే





గూడూరు పల్లెవెలుగు మార్చి 18

గూడూరు మండలం, పెంచికలపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని కోడుమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే వారికి అందుతున్న భోజన నాణ్యత, మెనూ, వడ్డింపు విధానం గురించి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటం, మంచి విద్య పొందటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న ఈ పథకం సక్రమంగా అమలవ్వాలని, భోజనం తయారీ నుంచి వడ్డింపు వరకు ప్రతి దశలో పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం పోషకాహారం అందేలా అధికారులు,సిబ్బంది కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు.

## నంద్యాల 38వ వార్డు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు



తాటికొండ బుగ్గ రాముడు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల జిల్లా ప్రజలకు అధికారులకు నాయకులకు మరియు నంద్యాల 38వ వార్డు ప్రజలకు 38వ వార్డు టిడిపి ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో న్యాయ మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ వారి తనయులు ఎన్.ఎం.డి ఫిరోజ్, ఎన్ ఎండి ఫయాజ్ సహకారంతో 38 వార్డును మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని అలాగే మన సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసే పండుగే ఉగాది అన్నారు.శ్రీ పరాభవ నామ సంవత్సరం అందరికీ శుభాలు కలగజేయాలని ఆకాంక్షించారు.అందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఉగాది పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని తాటికొండ బుగ్గ రాముడు సూచించారు.

# పిల్లలకి సరైన భోజనం అందించాలి









భోజనం సరిగా లేకపోతే వంట ఏజెంట్లను తొలగిస్తా,

ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 18

ఎమ్మిగనూరు పట్టణంలోని ఎస్ఎంటీ కాలనీ లోని ప్రభుత్వ ఎంపీపీ పాఠశాలను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం అమల తీరుతో పాటు పాఠశాల కార్యకలాపాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యతపై ఆరా తీశారు. ఉపాధ్యాయులతో సమావేశమై మధ్నాహ్న భోజనం పథకం అమలు విధానం, ఎదురవుతున్న సమస్యలు మరియు నిర్వహణలో ఉన్న సవాళ్లపై చర్చించారు. తన అభిప్రాయాలను ఫీడ్‌బ్యాక్ రూపంలో నమోదు చేసి సంబంధిత శాఖలకు సూచనలు పంపించారు. విద్యార్థులకు పోషకాహారం మరియు విద్యా అభివృద్ధిపై మంత్రి నారా లోకేష్ ఆదేశాలకనుగుణంగా ఈ తనిఖీ నిర్వహించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు.

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ ప్రారంభ పథకం









ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 18

ఎమ్మిగనూరు ఏపీఎస్ ఆర్టీసీ బస్ స్టాండ్‌లో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న దివ్యాంగ శక్తి పథకం ద్వారా దివ్యాంగులకు సులభమైన ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతోందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 40% కంటే ఎక్కువ వికలాంగత కలిగిన ౹ాఔణ పాస్ హోల్డర్లు ఉచితంగా బస్సు ప్రయాణం చేయవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానంగా నడిచే పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ సేవల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి దివ్యాంగులతో బస్సులో ప్రయాణించి వారితో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అందిస్తున్న పథకాలు మరియు మద్దతు, పెన్షన్ల పెంపు వంటి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, ౹ఙూ పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ల చంద్రశేఖర్ , ఎమ్మిగనూరు దివ్యాంగులు, మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు, నాయకులు, శారీరకంగా దివ్యాంగులు పాల్గొన్నారు.

# బుగ్గ రామేశ్వరుని సన్నిధిలో అపచారం.. గర్భగుడిలోనే భారీ చోరీ







9.5 కేజీల వెండి, అలంకరణ ఆభరణాలు మాయం

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

దొంగలను తక్షణమే వేటాడి పట్టుకోవాలని పోలీసులకు ఆదేశం

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓర్వకల్లు మండలం శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. సాక్షాత్తు ఆ పరమశివుని గర్భగుడిలోకి చొరబడి స్వామి వారి అలంకరణ ఆభరణాలతో పాటు, సుమారు 9.5 కేజీల వెండి వస్తువులను ఎత్తుకెళ్లడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. భక్తుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్న ఈ పుణ్యక్షేత్రంలో ఇంతటి సాహసోపేతమైన చోరీ జరగడం భద్రతా వైఫల్యాలను ఎత్తిచూపుతోంది. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే పరిశీలన ఈ దొంగతనం విషయం తెలిసిన వెంటనే పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి ఆలయాన్ని సందర్శించారు. చోరీ జరిగిన తీరును, గర్భగుడి పరిస్థితులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఆలయ అధికారులతో మరియు అర్చకులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులకు సీరియస్ వార్నింగ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ.. "ప్రముఖ పుణ్యక్షేత్రమైన బుగ్గ రామేశ్వర స్వామి ఆలయంలోనే దొంగలు పడ్డారంటే శాంతిభద్రతల పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోంది. దేవుడి సొమ్మును అపహరించిన కేటుగాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. కేసును వేగవంతం చేసి, అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి దొంగలను త్వరలోనే పట్టుకోవాలని పోలీసు అధికారులను ఆమె ఆదేశించారు. ఆలయాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని, భక్తుల నమ్మకాన్ని కాపాడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# పి హెచ్ సి లలో నిర్వహించే మెడికల్ క్యాంపు లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి





**గైనకాలజి సమస్యలు , బిపి,షుగర్ కంటి సంబంధిత సమస్యలకు సంబందించిన వైద్య పరీక్షలు నిర్వహించబడును**

**ప్రభుత్వ హాస్పిటల్ లలో సాధారణ ప్రసవాలు పెంచాలి.**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజుల కార్యాచరణ లో భాగంగా వైద్య నిపుణలచే ప్రతి పి హెచ్ సి లో మెడికల్ క్యాంప్ లు నిర్వహించడం జరుగుతుందనీ వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. దీనిలో భాగంగా మంగళవారం మేళ్ల చెర్వు పి హెచ్ సి లో జరిగే మెడికల్ క్యాంప్ ను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మెడికల్ క్యాంప్ ల ద్వారా జనరల్ మెడిసిన్, పిడియాట్రిక్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, మహిళలకు గర్భశాయ ముఖ కాన్సర్ ను గుర్తించే టాప్ స్పెయర్, కంటికి సంబందించి కాంట్రాక్ట్ లోపం,బి పి షుగర్, చిన్న పిల్లలో ఎత్తు, పోషకాహార లోపాలకు చెందిన వైద్య నిపుణులు రోజుకొక్క పి హెచ్ సి కి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను ఉచితంగా అందించటం తో పాటు ఆరోగ్యం మెరుగు పడేలా పలు సూచనలు ఇస్తారని ఇంకా ఏమైనా శస్త్ర చికిత్స లు చేయాల్సివచ్చిన, మెరుగైన వైద్యం కోసం జనరల్ హాస్పిటల్ కి రిఫర్ చేయటం జరుగుతుందని అన్నారు. మంగళవారం మేళ్లచెర్వు లో నిర్వహించిన మెడికల్ క్యాంప్ లో 300 మంది ఓపి నమోదు అయ్యారని తెలిపారు. మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న తీరు పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పిహెచ్ సి లలో సాధారణ ప్రసవాలు పెరిగేలా ప్రజలను ఆహగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ లో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్(మేళ్లచెర్వు మండల కేంద్రం లోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్ లో కలెక్టర్ హాస్టల్ లోని గదులను వంట గదిని పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. విద్యార్థులను ప్రతి రోజు వంట బాగుంటుందా మెను ప్రతిరోజు అమలు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పదవతరగతి వార్షిక పరీక్షలలో ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్ట్ లో కనీసం 70 శాతానికి పైగా మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొనిరావాలని కోరారు. కలెక్టర్ వెంట డిప్యుటీ డిఎంహెచ్ఓ మాధవ్ కుమార్, డాక్టర్ సుధాకర్ నాయక్, వైద్యులు యస్వంత్, మణి, ప్రజ్ఞ, సాయి శ్రీ, వెంకటేష్, సమీర, మెడికల్ అధికారి, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఇన్చార్జి తహసిల్దార్ సురేందర్ రెడ్డి, సర్పంచ్ బచ్చు పద్మావతి, ఉప సర్పంచ్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## మాటల మాంత్రికుడు ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజును సస్పెండ్ చేయాలి: కేవీపీఎస్




**బద్వేల్, మార్చి 18: ( పల్లె వెలుగు )**

మండల తహసీల్దార్‌గా పనిచేసిన ఉదయ భాస్కర్ రాజును వెంటనే సస్పెండ్ చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించకుండా నెలల తరబడి ఆఫీసు చుట్టూ తిప్పుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజా స్పందన కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదులు, ఆర్డీవో కార్యాలయం నుంచి పంపిన అర్జీలు ఎమ్మార్వో కార్యాలయానికి చేరినా వాటిలో ఒక్కటీ పరిష్కారం కాలేదన్నారు. ప్రజలు నేరుగా అర్జీలు ఇవ్వడానికి వెళ్లినప్పుడు కూడా అవమానకరంగా మాట్లాడటం, కార్యాలయంలోనే హేళన చేయడం జరుగుతుందని విమర్శించారు. క్రింది స్థాయి సిబ్బంది అయిన వీఆర్వోలు, వీఆర్ఏలను కూడా అర్జీదారుల ముందే తిట్టడం వంటి ఘటనలు జరిగినట్లు తెలిపారు. ఉదయ భాస్కర్ రాజుపై పూర్తి స్థాయి విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ఎన్‌ఓసీ, ఆన్‌లైన్ పనుల పేరుతో కొంతమంది నుంచి లక్షల రూపాయలు తీసుకుని పనులు పూర్తి చేయకుండా వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి అధికారిని వెంటనే సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలని, లేకపోతే పోరుమామిళ్ల మండలానికి వస్తే ప్రజలతో కలిసి ఆందోళనలు చేపడతామని జిల్లా అధికారులను హెచ్చరించారు.

# బిజెపి నాయకులపై దాడులు.. తెలంగాణ డీజీపీకి ఫిర్యాదు



**చండూరు, పరిగి, నల్గొండ ఘటనలపై తక్షణ చర్యలకు డిమాండ్**

**పోలీసుల పక్షపాత వైఖరిపై బిజెపి నేతల తీవ్ర ఆగ్రహం**

**బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి**

: తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలపై వరుసగా జరుగుతున్న దాడులను నిరసిస్తూ బిజెపి రాష్ట్ర బృందం మంగళవారం తెలంగాణ డీజీపీని కలిసింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం డీజీపీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్నా పోలీసులు మౌనంగా ఉంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవించాల్సింది పోయి, భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్య అని రామచందర్ రావు ఈ సందర్భంగా విమర్శించారు. ముఖ్యంగా చండూరు, పరిగి మరియు నల్గొండ ప్రాంతాలలో ఇటీవల జరిగిన వేర్వేరు సంఘటనలను ఫిర్యాదులో ప్రధానంగా ప్రస్తావించారు. ఈ ప్రాంతాల్లో బిజెపి శ్రేణులపై దాడులు జరిగినప్పుడు పోలీసులు పక్షపాత వైఖరి ప్రదర్శించారని, బాధితులకు అండగా నిలవాల్సింది పోయి నిందితులకు సహకరిస్తున్నారని నేతలు ఆరోపించారు. క్షేత్రస్థాయిలో పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఇది వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తోందని డీజీపీ దృష్టికి తీసుకువెళ్లారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదులో పేర్కొన్న ఘటనలకు బాధ్యులైన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని బిజెపి బృందం కోరింది. నిందితులకు కొమ్ముకాస్తున్న పోలీసు అధికారుల వివరాలను సేకరించి వారిపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు పోలీసు వ్యవస్థపై ఉందని, దాడులను అరికట్టడంలో విఫలమైతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని, పార్టీ శ్రేణుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను తిప్పికొడతామని నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. డీజీపీని కలిసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ, డాక్టర్ కళ్యాణ్ నాయక్, రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ పాల్గొన్నారు. వీరితో పాటు న్యాయవాది కె. ఆంథోనీ రెడ్డి, కిసాన్ మోర్చా మాజీ ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్, సీనియర్ నాయకులు ఏ. రామకృష్ణ తదితరులు ఉన్నారు. వీరంతా దాడులకు సంబంధించిన ఆధారాలను, ఫోటోలను పోలీసు బాసు ముందుంచారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులు స్వేచ్ఛగా పర్యటించే పరిస్థితి కల్పించాలని కోరారు. ఫిర్యాదును స్వీకరించిన డీజీపీ, ఈ ఘటనలపై విచారణ జరిపి నివేదిక కోరతానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో రాజకీయ హింసకు తావులేకుండా చూడాలని, పోలీసు వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పనిచేయాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు విఫలమైతే ప్రజల్లో అభద్రతా భావం పెరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. చండూరు, పరిగి, నల్గొండ ఘటనలే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా బిజెపి కార్యకర్తలపై వేధింపులు ఆపాలని కోరారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.

## కర్నూలు నగర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు: కమిషనర్ పి.విశ్వనాథ్

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు నగర ప్రజలకు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పరాభవ నామ సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. చేదు అనుభవాలను మర్చిపోతూ.. ఆత్మీయత అనుబంధాలను పెంచుకుంటూ జీవించాలని తెలియజేసే పండగ ఉగాది అని అన్నారు.

## నవోదయకు ఎస్వీ పాఠశాల విద్యార్థి దూమాల వంశీకృష్ణ ఎంపిక

**-నవోదయకు ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ మోరే రవీందర్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ గుండారపు రాజు**

**మొగుళ్ళపల్లి పల్లె వెలుగు ప్రతినిధి మార్చి19**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామంలో అనుభవజ్ఞులచే నెలకొల్పబడ్డ ఎస్వీ విద్యాలయం ఎంతోమంది నిరుపేద విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలతో పాటు నవోదయ గురుకులాలల్లో అడ్మిషన్లు పొంది వారు ఉన్నతమైన చదువులు చదివి..ప్రయోజకులుగా తీర్చిదిద్దే క్రమంలో విద్యార్థినీ, విద్యార్థులను ప్రాథమిక విద్యాభ్యాసంలోనే చదువుతో పాటు, గురుకులాల కోచింగ్ ఇస్తూ..ఎంతో మంది నిరుపేద విద్యార్థులను గురుకుల విద్య దరిచేర్చిన ఎస్వీ పాఠశాలలో చదివిన మరో విద్యార్థి నవోదయ సీటుకు ఎంపికయ్యాడు. మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన దూమాల వంశీకృష్ణ ఎస్వీ పాఠశాల పర్లపల్లి నందు 5వ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో 6వ తరగతిలో నవోదయలో అడ్మిషన్ పొందేందుకు అదే పాఠశాలలో కోచింగ్ తీసుకుని..ప్రీపేరై నవోదయ సీటు కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొని, నవోదయ పరీక్ష రాశాడు. కష్టపడి చదివిన దూమాల వంశీకృష్ణ 42వ ర్యాంక్ సాధించి..మామునూర్ లో నవోదయ సీటుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నవోదయ సీటుకు ఎంపికైన దూమాల వంశీకృష్ణను పాఠశాల కరస్పాండెంట్ మోరే రవీందర్ రెడ్డి, డైరెక్టర్ గుండారపు రాజులు అభినందించారు.

# బలిమెల అమరవీరుల కుటుంబాలకు ఇండ్ల పట్టాలు

**పద్దెనిమిదేళ్ల నిరీక్షణకు తెర**

**ముప్పైమూడు అమరవీరుల కుటుంబాలకు భూమి పత్రాలు**

**ప్రభుత్వ చొరవతో నెరవేరిన హామీ**



రెండు వేల ఎనిమిదిలో జరిగిన బలిమెల ఘటనలో ప్రాణాలు అర్పించిన ముప్పైమూడు మంది అమరవీరుల కుటుంబాలకు ఇండ్ల పట్టాలను తెలంగాణ పోలీసు శాఖ అందజేసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీసు శాఖాధిపతి పాల్గొని అమరవీరుల కుటుంబ సభ్యులకు పత్రాలను అందించారు. పద్దెనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న ఈ సమస్యకు ప్రభుత్వం చొరవతో పరిష్కారం లభించిందని ఆయన తెలిపారు. బలిమెల ఘటనలో విధి నిర్వహణలో భాగంగా ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బంది దేశ సేవకు అంకితభావానికి ప్రతీకలని ఆయన పేర్కొన్నారు. వారి త్యాగాన్ని రాష్ట్రం ఎప్పటికీ మరచిపోదని అన్నారు. అమరవీరుల కుటుంబాల సంక్షేమం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఇండ్ల పట్టాల సమస్యకు ప్రభుత్వం స్పందించిందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ఈ ప్రక్రియ వేగవంతమై, పద్దెనిమిదేళ్ల తర్వాత వారి ఆశ నెరవేరిందని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు.

# చిన్నారుల భవిష్యత్తుకు స్మార్ట్‌ఫోన్ సెగ

**పెరుగుతున్న మొబైల్ అడిక్షన్‌పై ఆందోళన**

**కంటి చూపుపై తీవ్ర ప్రభావం**

**మానసిక వికాసానికి ఆటంకం**

**తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

పల్లె వెలుగు ప్రతినిధి మార్చి19

నేటి ఆధునిక కాలంలో స్మార్ట్‌ఫోన్ అనేది మనిషి జీవితంలో విడదీయలేని భాగమైపోయింది. అయితే, ఈ సాంకేతిక పరిజ్ఞానం చిన్నారుల పాలిట శాపంగా మారుతోందని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. పూర్వం పిల్లలు సాయంత్రం వేళల్లో మైదానాల్లో ఆడుకునేవారు, కానీ ఇప్పుడు చేతిలో మొబైల్ ఉంటే లోకాన్నే మర్చిపోతున్నారు. అన్నం పెట్టాలన్నా, ఏడుపు ఆపాలన్నా తల్లిదండ్రులు సులువుగా పిల్లల చేతికి ఫోన్ ఇస్తున్నారు. ఈ అలవాటు క్రమంగా 'మొబైల్ అడిక్షన్'గా మారి వారి భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోంది. చిన్న వయసులోనే గంటల తరబడి డిజిటల్ స్క్రీన్లకు అతుక్కుపోవడం వల్ల పిల్లల శారీరక శ్రమ తగ్గిపోయి, వారు అనేక ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు. మొబైల్ ఫోన్ల వల్ల పిల్లల్లో ప్రధానంగా కనిపిస్తున్న సమస్య కంటి చూపు మందగించడం. స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ల నుంచి వెలువడే 'బ్లూ లైట్' నేరుగా కంటి రెటినాపై ప్రభావం చూపుతుంది. దీనివల్ల చిన్న వయసులోనే కళ్లు పొడిబారడం, మంటలు రావడం, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది ఐదేళ్ల లోపు పిల్లలు కూడా అధిక పవర్ ఉన్న అద్దాలు వాడుతుండటం గమనార్హం. గంటల తరబడి రెప్ప వేయకుండా స్క్రీన్‌ను చూడటం వల్ల 'డిజిటల్ ఐ స్ట్రెయిన్' సమస్య తలెత్తుతోంది. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో శాశ్వత దృష్టి లోపాలు వచ్చే ప్రమాదం ఉందని నేత్ర వైద్య నిపుణులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు. కేవలం శారీరక ఆరోగ్యమే కాకుండా, మొబైల్ అడిక్షన్ వల్ల చిన్నారుల మానసిక స్థితి కూడా దెబ్బతింటోంది. ఫోన్లలో చూసే కార్టూన్లు, హింసాత్మక గేమ్‌ల వల్ల పిల్లల్లో దూకుడు స్వభావం పెరుగుతోంది. ఫోన్ లాక్కుంటే మొండికేయడం, అరవడం, వస్తువులు విసిరేయడం వంటి ప్రవర్తనా లోపాలు తలెత్తుతున్నాయి. వర్చువల్ ప్రపంచంలోనే బతకడం వల్ల వారికి నిజ జీవితంలోని మనుషులతో సంబంధాలు, భావోద్వేగాలు అర్థం కావడం లేదు. దీనివల్ల సామాజిక స్పృహ తగ్గిపోయి, ఒంటరితనానికి లోనవుతున్నారు. తోటి పిల్లలతో కలిసి ఆడుకోవడం తగ్గడం వల్ల వారిలో కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా దెబ్బతింటున్నాయని మానసిక విశ్లేషకులు చెబుతున్నారు. మొబైల్ వాడకం వల్ల పిల్లల నిద్రపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. పడుకునే ముందు ఫోన్ చూడటం వల్ల మెదడులోని మెలటోనిన్ అనే హార్మోన్ ఉత్పత్తి తగ్గిపోయి నిద్రలేమి సమస్యలు వస్తున్నాయి. సరైన నిద్ర లేకపోవడం వల్ల మరుసటి రోజు స్కూల్లో చదువుపై ఏకాగ్రత దెబ్బతింటోంది. జ్ఞాపకశక్తి తగ్గడం, చిన్న విషయాలకే చిరాకు పడటం వంటివి నిద్రలేమి లక్షణాలు. అంతేకాకుండా, ఫోన్ చూస్తూ ఆహారం తీసుకోవడం వల్ల వారికి ఎంత తింటున్నామనే స్పృహ ఉండదు, దీనివల్ల చిన్న వయసులోనే ఊబకాయం వంటి సమస్యలు దరి చేరుతున్నాయి. శారీరక కదలికలు లేకపోవడం వల్ల జీర్ణక్రియ కూడా మందగిస్తోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం. పిల్లలకు నీతులు చెప్పడం కంటే, ముందుగా తల్లిదండ్రులు తమ మొబైల్ వాడకాన్ని తగ్గించుకోవాలి. పిల్లల ముందు గంటల తరబడి ఫోన్ వాడుతూ, వారిని వద్దని చెబితే వారు వినే అవకాశం ఉండదు. ఇంట్లో ఉన్నప్పుడు పిల్లలతో గడపడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. వారితో కలిసి



కథలు చెప్పడం, ఇండోర్ గేమ్స్ ఆడటం వంటివి చేయడం వల్ల వారి దృష్టి మొబైల్ నుంచి మళు తుంది. పిల్లలకు ఫోన్ ఇచ్చేటప్పుడు 'స్క్రీన్ టైమ్' నిబంధనను కఠినంగా అమలు చేయాలి. రోజుకు గంట కంటే ఎక్కువ సమయం డిజిటల్ పరికరాలకు కేటాయించకుండా పర్యవేక్షించాల్సి ఉంటుంది. పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు వారిని శారీరక క్రీడల వైపు ప్రోత్సహించాలి. సాయంత్రం వేళల్లో పార్కులకు తీసుకెళ్లడం, సైక్లింగ్ చేయడం, ఈత నేర్పించడం వంటివి వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే పెయింటింగ్, మ్యూజిక్ లేదా ఏదైనా కొత్త భాష నేర్చుకోవడం వంటి హాబీలను అలవాటు చేయాలి. మొబైల్ ఫోన్‌ను కేవలం అవసరానికి మాత్రమే వాడే వస్తువుగా వారికి అర్థమయ్యేలా చెప్పాలి. భోజనం చేసేటప్పుడు మరియు పడుకునే ఒక గంట ముందు ఇంట్లో ఎవరూ మొబైల్స్ వాడకూడదని 'డిజిటల్ ఫ్రీ జోన్' నియమాన్ని పెట్టుకోవడం మంచి ఫలితాలను ఇస్తుంది. స్మార్ట్‌ఫోన్లలో పిల్లలు ఏ విధమైన కంటెంట్ చూస్తున్నారో నిరంతరం గమనిస్తూ ఉండాలి. ఇంటర్నెట్‌లో లభించే అశ్లీల లేదా హింసాత్మక సమాచారం వారి లేత మనస్సులపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. 'పేరెంటల్ కంట్రోల్' యాప్స్ వాడటం ద్వారా వారు చూసే వీడియోలపై నిఘా ఉంచవచ్చు. విద్యాసంబంధమైన మరియు జ్ఞానాన్ని పెంచే యాప్స్‌ను మాత్రమే పరిమితంగా వాడేలా చూడాలి. సాంకేతికతను నేర్చుకోవడం అవసరమే కానీ, అది వారి బాల్యాన్ని మింగేయకుండా జాగ్రత్త పడాలి. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ, వారి సమస్యలను వినడం ద్వారా వారు మొబైల్ ప్రపంచం నుంచి బయటకు వచ్చేలా చేయవచ్చు. ముగింపుగా, చిన్నారుల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మొబైల్ అడిక్షన్ అనేది ఒక నెమ్మదిగా వ్యాపించే వ్యాధి లాంటిది. దీనిని ప్రారంభ దశలోనే గుర్తించి నివారించకపోతే, భవిష్యత్తులో ఒక అనారోగ్యకరమైన సమాజం తయారయ్యే ప్రమాదం ఉంది. సాంకేతికతను వరంగా మార్చుకోవాలి కానీ, ప్రాణ సంకటంగా మార్చుకోకూడదు. నేటి నుంచే మీ పిల్లలతో నాణ్యమైన సమయాన్ని గడపడం ప్రారంభించండి. మొబైల్ ఫోన్ స్థానంలో పుస్తకాన్ని లేదా ఆటబొమ్మను ఇచ్చి వారి ముఖంలో చిరునవ్వులు చూడండి. పర్యావరణం, మానవ సంబంధాల పట్ల వారికి అవగాహన కల్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత.నిబంధనను కఠినంగా అమలు చేయాలి. రోజుకు గంట కంటే ఎక్కువ సమయం డిజిటల్ పరికరాలకు కేటాయించకుండా పర్యవేక్షించాల్సి ఉంటుంది. పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు వారిని శారీరక క్రీడల వైపు ప్రోత్సహించాలి. సాయంత్రం వేళల్లో పార్కులకు తీసుకెళ్లడం, సైక్లింగ్ చేయడం, ఈత నేర్పించడం వంటివి వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే పెయింటింగ్, మ్యూజిక్ లేదా ఏదైనా కొత్త భాష నేర్చుకోవడం వంటి హాబీలను అలవాటు చేయాలి. మొబైల్ ఫోన్‌ను కేవలం అవసరానికి మాత్రమే వాడే వస్తువుగా వారికి అర్థమయ్యేలా చెప్పాలి. భోజనం చేసేటప్పుడు మరియు పడుకునే ఒక గంట ముందు ఇంట్లో ఎవరూ మొబైల్స్ వాడకూడదని 'డిజిటల్ ఫ్రీ జోన్' నియమాన్ని పెట్టుకోవడం మంచి ఫలితాలను ఇస్తుంది. స్మార్ట్‌ఫోన్లలో పిల్లలు ఏ విధమైన కంటెంట్ చూస్తున్నారో నిరంతరం గమనిస్తూ ఉండాలి. ఇంటర్నెట్‌లో లభించే అశ్లీల లేదా హింసాత్మక సమాచారం వారి లేత మనస్సులపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. 'పేరెంటల్ కంట్రోల్' యాప్స్ వాడటం ద్వారా వారు చూసే వీడియోలపై నిఘా ఉంచవచ్చు. విద్యాసంబంధమైన మరియు జ్ఞానాన్ని పెంచే యాప్స్‌ను మాత్రమే పరిమితంగా వాడేలా చూడాలి. సాంకేతికతను నేర్చుకోవడం అవసరమే కానీ, అది వారి బాల్యాన్ని మింగేయకుండా జాగ్రత్త పడాలి. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ, వారి సమస్యలను వినడం ద్వారా వారు మొబైల్ ప్రపంచం నుంచి బయటకు వచ్చేలా చేయవచ్చు. ముగింపుగా, చిన్నారుల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మొబైల్ అడిక్షన్ అనేది ఒక నెమ్మదిగా వ్యాపించే వ్యాధి లాంటిది. దీనిని ప్రారంభ దశలోనే గుర్తించి నివారించకపోతే, భవిష్యత్తులో ఒక అనారోగ్యకరమైన సమాజం తయారయ్యే ప్రమాదం ఉంది. సాంకేతికతను వరంగా మార్చుకోవాలి కానీ, ప్రాణ సంకటంగా మార్చుకోకూడదు. నేటి నుంచే మీ పిల్లలతో నాణ్యమైన సమయాన్ని గడపడం ప్రారంభించండి. మొబైల్ ఫోన్ స్థానంలో పుస్తకాన్ని లేదా ఆటబొమ్మను ఇచ్చి వారి ముఖంలో చిరునవ్వులు చూడండి. పర్యావరణం, మానవ సంబంధాల పట్ల వారికి అవగాహన కల్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత.శారీరక క్రీడల వైపు ప్రోత్సహించాలి. సాయంత్రం వేళల్లో పార్కులకు తీసుకెళ్లడం, సైక్లింగ్ చేయడం, ఈత నేర్పించడం వంటివి వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే పెయింటింగ్, మ్యూజిక్ లేదా ఏదైనా కొత్త భాష నేర్చుకోవడం వంటి హాబీలను అలవాటు చేయాలి. మొబైల్ ఫోన్‌ను కేవలం అవసరానికి మాత్రమే వాడే వస్తువుగా వారికి అర్థమయ్యేలా చెప్పాలి. భోజనం చేసేటప్పుడు మరియు పడుకునే ఒక గంట ముందు ఇంట్లో ఎవరూ మొబైల్స్ వాడకూడదని 'డిజిటల్ ఫ్రీ జోన్' నియమాన్ని పెట్టుకోవడం మంచి ఫలితాలను ఇస్తుంది. స్మార్ట్‌ఫోన్లలో పిల్లలు ఏ విధమైన కంటెంట్ చూస్తున్నారో నిరంతరం గమనిస్తూ ఉండాలి. ఇంటర్నెట్‌లో లభించే అశ్లీల లేదా హింసాత్మక సమాచారం వారి లేత మనస్సులపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. 'పేరెంటల్ కంట్రోల్' యాప్స్ వాడటం ద్వారా వారు చూసే వీడియోలపై నిఘా ఉంచవచ్చు. విద్యాసంబంధమైన మరియు జ్ఞానాన్ని పెంచే యాప్స్‌ను మాత్రమే పరిమితంగా వాడేలా చూడాలి. సాంకేతికతను నేర్చుకోవడం అవసరమే కానీ, అది వారి బాల్యాన్ని మింగేయకుండా జాగ్రత్త పడాలి. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ, వారి సమస్యలను వినడం ద్వారా వారు మొబైల్ ప్రపంచం నుంచి బయటకు వచ్చేలా చేయవచ్చు. ముగింపుగా, చిన్నారుల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మొబైల్ అడిక్షన్ అనేది ఒక నెమ్మదిగా వ్యాపించే వ్యాధి లాంటిది. దీనిని ప్రారంభ దశలోనే గుర్తించి నివారించకపోతే, భవిష్యత్తులో ఒక అనారోగ్యకరమైన సమాజం తయారయ్యే ప్రమాదం ఉంది. సాంకేతికతను వరంగా మార్చుకోవాలి కానీ, ప్రాణ సంకటంగా మార్చుకోకూడదు. నేటి నుంచే మీ పిల్లలతో నాణ్యమైన సమయాన్ని గడపడం ప్రారంభించండి. మొబైల్ ఫోన్ స్థానంలో పుస్తకాన్ని లేదా ఆటబొమ్మను ఇచ్చి వారి ముఖంలో చిరునవ్వులు చూడండి. పర్యావరణం, మానవ సంబంధాల పట్ల వారికి అవగాహన కల్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత.

# వెలుగుమట్ల బాధితులకు పట్టాల పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం

పల్లె వెలుగు ప్రతినిధి మార్చి19

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇండ్ల కూల్చివేత వ్యవహారంలో ప్రభుత్వం ఎట్టకేలకు దిగివచ్చింది. అరాచక పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి మరియు ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ విశారధన్ మహారాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంయుక్త పోరాటాల ఫలితంగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఇండ్లు కోల్పోయిన వారిలో 411 మందికి పట్టాలు ఇస్తామని అధికారికంగా ప్రకటించింది. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తే తప్పకుండా విజయం సాధిస్తాయనే విషయం ఈ పరిణామంతో మరోసారి




నిరూపితమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. అయితే, ప్రభుత్వ ప్రకటనపై బాధితుల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది. వెలుగుమట్ల గ్రామంలో సుమారు 750 మంది పేదల ఇండ్లను ప్రభుత్వం కూలగొట్టిందని, కానీ ఇప్పుడు కేవలం 411 మందికి మాత్రమే పట్టాలు ఇస్తామని చెప్పడం సరికాదని బాధితులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన బాధితులకు ఎందుకు పట్టాలు ఇవ్వడం లేదని, తమకు అన్యాయం జరిగిందనే ఆవేదన వారిలో వ్యక్తమవుతోంది. కేవలం సగం మందికి మాత్రమే న్యాయం చేసి మిగిలిన వారిని గాలికి వదిలేయడం ప్రభుత్వ వివక్షకు నిదర్శనమని విమర్శలు వస్తున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని, ఈ విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆందోళనకారులు స్పష్టం చేస్తున్నారు.

# ముందస్తు ఉగాది వేడుకలు డిగ్రీ కళాశాలలో సాంస్కృతిక వెలుగు



కేసముద్రం, మార్చి 18

:కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ముందస్తు ఉత్సవాలను కళాశాల ప్రిన్సిపల్ డా.డి.రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉగాది తెలుగు ప్రజల ఆది పండుగగా, కొత్త సంవత్సరానికి శ్రీకారం చుడుతుందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. విద్యార్థులు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమాన్ని సమన్వయం చేసిన తెలుగు అధ్యాపకులు సోమ ప్రవీణ్ ఉగాది పండుగ ప్రాముఖ్యత, పంచాంగ శ్రవణం యొక్క విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. ఉగాది పచ్చడి ఆరు రుచుల ద్వారా జీవితం లోని సుఖదుఃఖాలను స్వీకరించే సందేశం ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు చింతేటి మైసయ్య, గడిగెల రాజు, అలువాల యాదగిరి, సోమ ప్రవీణ్, మహమ్మద్ మున్ని, డా.జి.రమేష్, ఎస్.రవి, బి.మంజుల, కె.రమాదేవి, ఎస్ కె.సలీం, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఉగాది పండుగను ఆనందంగా గడిపారు.

## శ్రీవివేకవర్ధినిలో ఉగాది ముందస్తు వేడుకలు

కేసముద్రం, మార్చి 18



కేసముద్రం మండలంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ లో బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తు వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణంతో కళకళలాడగా, విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు హాజరవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాలురు పంచెకట్టులో, బాలికలు లంగావోణీ, చీరలతో సంప్రదాయ శోభను చాటుతూ అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ఉగాది పర్వదినం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఉగాది పచ్చడిలో ఉండే ఆరు రుచులు తీపి, చేదు, పులుపు, కారం, ఉప్పు, వగరు మన జీవితంలోని సుఖ దుఃఖాలను సూచిస్తాయని, ప్రతి ఒక్కరూ వాటిని సమానంగా స్వీకరించాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులందరికీ ఉగాది పచ్చడిని పంపిణీ చేసి పండుగ స్ఫూర్తిని పంచుతూ ఉగాది సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు సహాయంతో సొంతగడ్డకు చేరిన శ్వేత పార్థివదేహం



కేసముద్రం, మార్చి 18

హన్మకొండ వికాస్ నగర్ నివాసి, ఏన్ఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కే.లక్మారెడ్డి–వెంకటలక్ష్మీ దంపతుల కుమార్తె శ్వేత ఇటీవల అమెరికాలో అకాల మరణం చెందారు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఆమె ఆ తర్వాత భర్త సురేష్ రెడ్డి, ఇద్దరు పిల్లలతో కలిసి కాలిఫోర్నియాలో నివసిస్తున్నారు. భార్యాభర్తలిద్దరూ కూడా సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, కాగా శ్వేత గుండెపోటుకు గురై ఈనెల 8న అకాల మృత్యువునకు లోనయ్యారు. ఆమె పార్థివదేహాన్ని సొంతగడ్డకు రప్పించేందుకు గాను వారి సమీప బంధువు కృష్ణారెడ్డి బిఆర్ఎస్ పార్లమెంటరీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహాయాన్ని కోరారు. ఆ సమయాన పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న ఎంపీ రవిచంద్ర వెంటనే స్పందించి విషయాన్ని హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి అమెరికాలోని భారత రాయబారి కార్యాలయ అధికారులను ఆదేశించడంతో శ్వేత మృతదేహం హన్మకొండ ఏన్జీవో కాలనీ రోడ్డులో ఉన్న నివాసానికి చేరింది. ఆమె అంతిమ కార్యక్రమాలను పద్మాక్షిగుట్ట సమీపాన ఉన్న శ్మశాన వాటికలో బుధవారం మధ్యాహ్నం నిర్వహించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com